# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 26, మే 2024 | 16 పేజీలు




## టిఎస్ఎండిసి పిఓ తోట శ్రీధర్‌పై బదిలీ వేటు...

- భూపాలపల్లి టిఎస్ఎండిసి పిఓకు ఇంచార్జి బాధ్యతలు అప్పగింత
- డిప్యూటేషన్ పై పనిచేస్తున్న ఆరుగురు అధికారులు మాతృసంస్థకు బదిలీ
- వార్త వరస కథనాలతో ప్రక్షాళనకు శ్రీకారం చుట్టిన సర్కారు
- ఇసుక మాఫియా గుండెల్లో దడ




ములుగు క్రైం, ప్రభాతవార్త:

2 లో..



8 లో..

## రోడ్డు కష్టాలు ఇంకెన్నాళ్ళు

- రహదారి పనుల్లో తీవ్రజాప్యం
- దుమ్ము ధూళితో ప్రజలు ఇక్కట్లు
- గుత్తేదారు నిర్లక్ష్యంతో ముందుకి సాగని పనులు
- పట్టింపులేని జిల్లా అధికార యంత్రాంగం
- ఏజేన్సీలోని రహదారి పనులపై కలెక్టర్ దృష్టి సారిస్తే మేలు..

వెంకటాపురం(నూగూరు) ప్రభాతవార్త:

ఏజేన్సీ మండలాలు అయిన వాజేడు,వెంకటాపురం రహదారుల మరమత్తులు,నిర్మాణం పనుల ప్రగతి నత్తేనయం అనే చందంగా తయారుఅయింది పనులు దక్కించుకున్న గుత్తేదారు నిర్లక్ష్యం,పట్టింపులేని జిల్లాపాలన యంత్రాంగం రెండు వెరసి ఇక్కడి ప్రజల పాలిట శాపంగా మారింది.దీర్ఘకాలంగా పనులు ముందుకి కదలకపోవడంతో పాటు దానిని పర్యవేక్షించి పనులు ముందుకు సాగేలా చూడాల్సిన అధికారులు మొద్దు నిద్రలో ఉండడం దీనికి కారణం అనేది కాదుఅనే సత్యం.ప్రయాణం చేయాలంటే ఇక్కడ ప్రజలు నరకయాతన అనుభవిస్తున్న వీరికి చీమ కుట్టినట్లు

# మూటలు విప్పిన నేతలు


- ముగిసిన ప్రచారం
- 27న పట్టభద్రుల పోలింగ్
- 12 జిల్లాలో 605 పోలింగ్ కేంద్రాలు
- 3,025 మంది పోలీస్ సిబ్బంది
- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- జూన్ 5న ఓట్ల లెక్కింపు

వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :

ఖమ్మం-వరంగల్-నల్లగొండ పట్టభద్రుల ఉప ఎన్నిక ప్రచారం శనివారంతో ముగిసింది. ప్రచారం ముగియడంతో ప్రధాన పార్టీలు ఇక మూటలు విప్పే పనిలో ఉన్నారు. ఈ ఎన్నికలకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈనెల 27వ తేదీన ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఉప ఎన్నికకు పోలింగ్ జరగనుంది. 12 జిల్లాలో మొత్తం 605 పోలింగ్ కేంద్రాలు, 4.63లక్షల మంది ఓటర్లు ఉన్నారు. కాగా, పోలింగ్ కేంద్రాలను మండల కేంద్రాలోనే ఏర్పాటు చేశారు. ఎన్నికలకు అవసరమైన పోలీస్, ఇతర సిబ్బందిని ఇప్పటికే నియమించారు. వీరికి కావల్సిన అన్ని సౌకర్యాలు పూర్తిచేశారు. జూన్ 5వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 3,025 మంది పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు వరంగల్, హనుమకొండ, మహబూ బాబాద్, జయశంకర్ భూపాలపల్లి, జనగామ, ములుగు, సిద్ధిపేట, ఖమ్మం, భద్రాది కొత్తగూడెం, నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగరి జిల్లాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యో గులకు ప్రత్యేక సీఎల్ ఇవ్వాలని ఎన్నికల అధికారులు స్పష్టం చేశారు. ఈ పోరులో మొత్తం 52 మంది అభ్యర్థులు

### జిల్లాల వారీగా పట్టభద్రుల ఓటర్లు

| జిల్లా | పురుషులు | మహిళలు | ఇతరులు | మొత్తం |
|---|---|---|---|---|
| సిద్ధిపేట | 3122 | 1557 | 0 | 4679 |
| జనగామ | 14915 | 8503 | 1 | 23419 |
| హనుమకొండ | 25739 | 17990 | 0 | 43729 |
| వరంగల్ | 27038 | 16774 | 0 | 43812 |
| మహబూబాబాద్ | 22948 | 11985 | 0 | 34933 |
| ములుగు | 6587 | 3719 | 0 | 10299 |
| భూపాలపల్లి | 8000 | 4535 | 0 | 12535 |
| భద్రాది కొత్తగూడెం | 22590 | 17516 | 0 | 40106 |
| ఖమ్మం | 50676 | 33199 | 4 | 83879 |
| యాదాద్రి | 20838 | 13242 | 0 | 34080 |
| సూర్యపేట | 34176 | 17321 | 0 | 51497 |
| నల్లగొండ | 51560 | 29311 | 0 | 80871 |
| మొత్తం | 2,88,189 | 1,75,645 | 5 | 4,63,839 |



2 లో..

## ఎన్నికల కౌంటింగ్ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ

### జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్



6లో

మహబూబాబాద్, ప్రభాతవార్త

జూన్ 4వ తేదిన జరిగే పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్‌లో పాల్గొనే సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ కౌంటింగ్ ప్రక్రియ అంతయు భారత ఎన్నికల కమిషన్ ఆదేశానుసారం నిర్వహించడం




# మూటలు విప్పిన నేతలు

మొదటి పేజీ తరువాయి :

ఉన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థిగా ఏనుగుల రాకేష్‌రెడ్డి, కాంగ్రెస్ తరుపున తీన్మార్ మల్లన్న, బీజేపీ నుంచి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి పోటీ చేస్తున్నారు. 2021లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి విజయం సాధించారు. అయితే గతేడాది డిసెంబర్‌లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో జనగామ ఎమ్మెల్యేగా పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలుపొందారు. దీంతో ఆయన తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయడంతో పట్టభద్రుల ఉప ఎన్నిక అనివార్యమైంది. దీంతో ఈ ఉప ఎన్నిక ప్రధాన పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో పోటీ రసవత్తరంగా మారింది.

**గిఫ్టులతో ఆకట్టుకునేలా..**

ఎన్నికల ప్రచారం శనివారం ముగియడంతో ప్రధాన పార్టీలు ఇక మూటలు విప్పే పనిలో ఉన్నారు. పట్టణాలు, గ్రామాల్లో వార్డుల వారీగా ఎంత మంది పట్టభద్రులు ఓటు నమోదు చేసుకున్నారనే సమగ్ర వివరాలు సేకరించారు. ఓటరు స్లిప్పుల ఆధారంగా ఆయా పార్టీల నేతలు ఓటర్ల వివరాలు తీసుకొని పోల్ మేనేజ్‌మెంట్‌కు సిద్ధమయ్యారు. తద్వారా ఆయా ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ఓ ప్రధాన పార్టీ పెద్ద ఎత్తున్న గిఫ్టులను కొనుగోలు చేసినట్లు గుసగుసలు వినవడుతున్నాయి. అలాగే మిగతా అభ్యర్థులు డబ్బులు నేరుగా ఓటరుకు చేరేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. ఓటుకు రూ.1000లు ఆపైన పంచుతున్నట్లు సమాచారం.

**40వేలు తగ్గిన ఓటర్లు ..**

గతంలో ఓటు హక్కు కలిగిన ఉన్న పట్టభద్రులంతా తిరిగి తమ ఓటును రెన్యూవల్ చేసుకోవాలంటూ ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీచేసింది. అయితే చాలా మందికి ఈవిషయం తెలియకపోవడం, ఒక వేళ తెలిసినా కొందరు వ్యక్తులు ఇంట్రస్టు చూపకపోవడంతో పెద్ద ఎత్తున ఓట్లు తగ్గాయి. 2021 ఎమ్మెల్సీ ఎన్నికల్లో 5,05,565 పట్టభద్రులు ఉండగా, 2024లో 4,63,839 మంది మాత్రమే ఉన్నారు. దీంతో గత ఎన్నికలతో పోల్చితే దాదాపు 40వేల ఓటర్లు తగ్గారని అధికారులు తెలిపారు.

# హైవే రోడ్డు పనుల్లో అవినీతి బాగోతం ..?

**-నత్తనడకన సాగుతున్న సైడ్ కాలువ పనులు**

**-సైడ్ బర్మ్ పనుల్లో అక్కడే తవ్వి నాణ్యత లేని మట్టి పోసిన వైనం**

**-నాణ్యత లేని డివైడర్ నిర్మాణంతో వాహనాలు తగలక కూలిన దుస్థితి**

**-జాడలేని కాంట్రాక్టర్ .. గుమస్తాలే పనుల వద్ద ఉండేను**

**-హైవే అధికారులైతే ఇప్పటికి పత్తా లేరని ఆరోపణలు**

**-రూ.7కోట్ల నిధులు వెచ్చించిన ప్రభుత్వ లక్ష్యం నెరవేరలేదు**

*మేడారం, ప్రభాతవార్త :*



ఏజెన్సీ లోని ప్రయాణికులకు సౌకర్యం కోసం చేపట్టిన రోడ్డు పనులు అవినీతి మయంగా మారాయంటున్నారు. మారుమూల గ్రామాల నుంచి నిత్యం మండల కేంద్రానికి పనుల కోసం వస్తున్నారు. రోడ్డు ఇరుకుగా లేకుండా డబుల్ రోడ్డుగా వెడల్పు చేసేందుకు ప్రభుత్వం కిలోమీటర్ దూరానికి ఏడు కోట్లను మంజూరు చేసింది. మూడేండ్ల క్రితం నిధులు ఇవ్వగా ... పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్‌లు ఏడాది క్రితం పనులు చేపట్టారు. రోడ్డు వెడల్పు అయితే పూర్తి చేశారు. కానీ పనుల్లో నాణ్యత చేయడం లేదు. దీంతో అధిక లోడ్‌తో ఇసుక లారీలు వెళ్తున్నాయి. రోడ్డంతా పగుళ్ళు లేని బండ్ల గాడీలుగా మారాయి. బైకులు, కార్లు, ఆటోలు వెళ్ళినట్లు అయితే అదుపు తప్పి బోల్తా పడుతున్నాయి. నాణ్యత లేని పనులు చేసి చేతులు దులుపుకుంటున్నారు.

**-సైడ్ కాలువకు నాణ్యత లేని మట్టి పోసే ..**

రోడ్డుకు ఇరువైపులా నిర్మించిన సైడ్ కాలువకు సైడ్ బర్మ్ పనుల్లో నాసిరకం మట్టి పోస్తున్నారు. సైడ్ బర్మ్ పనులకు నాణ్యత లేని మట్టి పోస్తే పదికాలాల పాటు పటిష్టంగా లేకుండా పోతుంది. కానీ సంబంధిత శాఖ అధికారులు ఎవరు పనుల వైపు కన్నెత్తి చూసిన పాపాన పోలేదంటున్నారు. ఆశ్రమ స్కూల్ వైపున చేస్తున్న పనులైతే నత్తనడకన చేస్తున్నారు. మసీదు





వైపున చేస్తున్న కాలువ పనులు పూర్తి చేశారు. సైడ్‌కు పటిష్టమైన మట్టి లేకపోయి నాణ్యతమైన మట్టిని సైడ్‌బర్మ్‌గా పోస్తున్నారు. దీంతో వర్షం పడినట్లు అయితే వర్షం నీళ్ళన్ని సైడ్ కాలువలో చేరి తొందరగా కూలిపోయే అవ కాశాలు ఉన్నాయి. అధికారులు మాత్రం పనులను ఏ మాత్రం పట్టించు కోవడం లేదంటున్నారు. తమ పర్సంటేజీలు వస్తుంటే పనులు ఏ విధంగా ఉంటే వాళ్ళకేంటి అని నిర్లక్ష్యపు దోరణిలో ఉన్నారని ఆరోపణలు వస్తు న్నాయి.

**-ప్రయాణికులకు తప్పని అవస్థలు**

పట్టణాల నుంచి మండల కేంద్రానికి వచ్చే సరికి లైట్లు లేకపోవడంతో వెలుతూరు లేక చీకట్లోనే మగ్గుతున్నారు. రోడ్డు నిర్మాణం దీనికి తోడుగా



హైమాస్ లైట్ల ఏర్పాటు కోసం సంబంధిత శాఖ ద్వారా గత ప్రభుత్వం రూ.60లక్షలను మంజూరు చేసింది. ఈ క్రమంలో హైమాస్ లైట్లు పెట్టకపోవడంతో ప్రయాణికులు బస్టాండ్‌లో దిగితే బస్సుల కోసం చీకట్లోనే ఎదురుచూస్తున్నారు. ప్రయాణికుల కల నెరవేరేందుకు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం అధికారుల పట్టింపులేని తనమే కారణం అని అంటున్నారు. రోడ్డు వెడల్పు పూర్తి అయ్యి హైమాస్ లైట్లను ఏర్పరకపోవడం సంబంధిత శాఖ అధికారులు చూడకపోవడమేనని అంటున్నారు. పనులు ఆలస్యం అవుతున్నాయి. దీనికి తోడుగా ప్రయాణికుల సౌకర్యానికి ఏర్పాట్లను చేయాల్సి ఉంది. ప్రయాణికుల కల ఎప్పుడు నెరవేరుతుందో అని ఎదురుచూపులతోనే కాలం వెళ్లదీస్తున్నారు. సౌకర్యాలు లేకపోవడంతో రోడ్డుకు ఇరువైపులా నిలబడాల్సి వస్తుంది. అంతేకాకుండా ఆరు నెలల క్రితం నిర్మించిన బీటీ రోడ్డు ఇసుక లారీల మూలంగా ఎడ్ల బండ్ల గాడీల వలే మారాయి. దీంతో చిన్న వాహనాలు అదుపు తప్పి బోల్తా పడుతున్నాయి. ప్రయాణికులు భయాందోళనకు గురి కావాల్సి వస్తుంది. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు పనులపై దృష్టి పెట్టాలని కోరుతున్నారు.

# టిఎస్ఎండిసి పిఓ తోట శ్రీధర్‌పై బదిలీ వేటు

మొదటి పేజీ తరువాయి :

*ములుగు క్రైం, ప్రభాతవార్త:*



ములుగు టీఎస్ఎండిసి పిఓ తోట శ్రీధర్‌పై బదిలీ వేటు పడింది. అదే విధంగా అక్రమ ఇసుక రవాణా అంశంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఐదుగురు అధికారులను డిప్యూటేషన్ నుంచి తమ మాతృసంస్థలకు బదిలీ చేసింది ప్రభుత్వం. అక్రమ ఇసుక మాఫియాను కట్టడిచేయడంలో విఫలం చెందుతున్న కీలకమైన పోస్టుల్లో ఉన్న అధికారులపై ప్రభుత్వం పూర్తిస్థాయిలో దృష్టిపెట్టింది. "బరి తెగింపు" శీర్షికతో వార్త దినపత్రికలో ప్రచురితమైన ప్రత్యేక కథనం జిల్లా ఉన్నతాధికారులతో సహా ప్రభుత్వాన్ని కళ్ళు తెరిపించింది. ఆ కథనం ఇటు ఉన్నతాధికారులు అటు ఇసుక మాఫియా వర్గాల్లో సంచలనం రేపింది. అంతకు ముందు కూడా వార్త పత్రికలో ఇదే అంశంపై వరుస కథనాలు ప్రచురితమయ్యాయి... దీంతో ప్రభుత్వం అక్రమ ఇసుక రవాణాను కట్టడి చేయడంలో మెతక వైఖరి వహిస్తున్న అధికారులపై బదిలీ వేటు వేసింది. ఇంత పెద్ద ఎత్తున అధికారులపై చర్యలు తీసుకోవడం ములుగు జిల్లాలో సంచలనం సృష్టించింది.. ములుగు టీఎస్ఎండి సిపిఓ గా పనిచేస్తున్న తోట శ్రీధర్‌ను బదిలీ చేయడంతో పాటు భూపాలపల్లి జిల్లా టిఎస్ఎండిసి పిఓగా పని చేస్తున్న తారక్ నాథ్ రెడ్డికి ములుగు జిల్లా


వార్త
పట్టా భూముల పేరుతో
ఇసుక అక్రమ రవాణా

అదనపు అధికారిగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది... పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.. ములుగు జిల్లాలో గడిచిన 20రోజులుగా ఏజెన్సీలో జరుగుతున్న అక్రమ గ్రావెల్, ఇసుక మాఫియా దందాపై వార్త దినపత్రికలో వస్తున్న వరుస కథనాలపై సర్కార్‌లో కదలిక వచ్చింది. ఈ నేపథ్యంలో శుక్రవార o తెలంగాణ గనులు, భూగర్భ శాఖలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆరుగురు అధికారులపై వేటేసింది. రాష్ట్ర గనుల శాఖలో డిప్యూటేషన్‌పై జీఎంలుగా పనిచేస్తున్న పాండురంగారావు, దేవేందర్‌రెడ్డి, ప్రశాంతి ప్రాజెక్టు ఆఫీసర్స్ దశరథం, తోట శ్రీధర్, సూపరింటెండెంట్ శ్రీనివాస్‌లను మాతృసంస్థలకు బదిలీ చేసింది. ఈ అధికారుల అవినీతిపై ఫిర్యాదులు రావడంతో విచారణ జరిపి చర్యలు చేపట్టింది. ప్రభుత్వ ఆదాయానికి పెద్ద ఎత్తున గండికొడుతూ ఇసుక దందాకు పాల్పడుతున్న కేటుగాళ్లకు సహకరిస్తున్న అధికారుల బదిలీ వేటుపడంతో ఇసుక మాఫియాతో అంటకాగుతున్న మైనింగ్, రెవిన్యూ, గ్రాండ్ వాటర్ శాఖల అధికారులకు ప్రస్తుత పరిస్థితుల్లో ముచ్చెమటలు పడుతున్నాయి. గత ప్రభుత్వ హయంలో పూర్తి ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లాలో సహజ వనరుల విధ్వంసం మాటల కందని స్థాయిలో జరిగింది.ఈ క్రమంలో ప్రభుత్వానికి రావా ల్సి న ఆదాయం పెద్ద ఎత్తున దారి మళ్లీ నాటి ప్రభుత్వ హయంలో చక్రం తిప్పిన నాయకుల జేబులు నింపిందని విమర్శలు ఉన్నాయి.

**- సహజ వనరులకు పుట్టినిల్లు -**

ములుగు జిల్లాలో ఉన్న మంగపేట, ఏటూరునాగారం, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం, మండలాల్లో అర్ధరాత్రి ఇసుక అక్రమ తవ్వకాలపై అనేక ఆరోపణలు వెల్లివెత్తిన నిమ్మకు నీరెత్తినట్లు ఉన్న పిఓ తీరు పలు చోట్ల విచిత్రంగా ఉంది. ఈ ప్రాంతాల్లో జరుగుతున్న ఇసుక గ్రావెల్, మైనింగ్ తదితర దందాలకు అడ్డుకట్ట వేస్తే ఇప్పుడు వచ్చే ఆదాయం కన్నా అదనంగా ఆదాయం పెరిగే అవకాశం ఉందని ప్రజలు అంటున్నారు. ఇసుక క్వారీలలో 25శాతం పైగా ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నట్లు ఆదివాసి సంఘాల నేతలు అనేక సార్లు ఆరోపణలు చేశారు. మైనింగ్, రెవిన్యూ, గ్రౌండ్ వాటర్ శాఖల అధికారులు తమ స్వలాభం కోసం ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారనే ఆరోపణలు ములుగు జిల్లా వ్యాప్తంగా బహిరంగంగానే వినపడుతున్నాయి. ప్రభుత్వం ఎట్టకేలకు స్పందించి ఇప్పటికైనా అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసే ప్రయత్నం చేయడం పట్ల గిరిజన సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి...

**- ఇసుక మాఫియాకు ఇంచార్జి అధికారి కళ్లెం వేయగలరా -**

భూపాలపల్లి జిల్లా టిఎస్ఎండిసి పిఓగా పనిచేస్తున్న తారక్ నాథ్‌రెడ్డికి ములుగు జిల్లా టిఎస్ఎండిసి పిఓగా అదనపు బాధ్యతలు అప్పగించారు. అదనపు బాధ్యలు చేపట్టిన తారక్‌నాథ్‌రెడ్డి అయిన ఇసుక మాఫియా ఆగడాలకి చెక్ పెట్టగలరా లేదా అనే చర్చ గిరిజన సంఘాల్లో విస్తృతంగా జరుగుతుంది. జిల్లాకు ఇప్పటి వరకు అధికారిగా ఉన్న వ్యక్తి ఇసుక దందాను ఆపడంలో విఫలమయ్యారు. అలాంటిది అటు భూపాల్‌పల్లి జిల్లాలో పనిచేస్తూ అదనంగా ములుగు జిల్లాలో అక్రమాలను అరికట్టడం సాధ్యమేనా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. త్వరలో పూర్తి స్థాయి అధికారిని నియమిస్తే తప్ప ఇక్కడి మాఫియా ఆగడాలకు పూర్తిగా అడ్డుకట్ట వేయడం సాధ్యం కాదని కూడా కొందరు వ్యక్తం చేస్తున్నారు.

# కన్నకొడుకుని హతమార్చిన కసాయి తండ్రి

**మర్డర్ కేసులో నిందితుడు అరెస్ట్..**

**-ఆరు నెలల క్రితం జరిగిన హత్య కేసును చేధించిన పోలీసులు**

*రేగొండ, మే 25, (ప్రభాతవార్త)*



వ్యాపారం దివాలా తీయడానికి కారణం కన్నకొడుకేనని, చెప్పిన మాట కొడుకు వినడం లేదని కన్న తండ్రి కసాయిగా మారి కొడుకును హతమార్చిన ఘటనను పోలీసులు చేధించి నిందితున్ని అరెస్ట్ చేశారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో చిట్యాల సిఐ దగ్గు మల్లేష్ యాదవ్, ఎస్సై ఎన్.రవికుమార్‌లు విలేకరుల సమావేశం నిర్వహించి హత్య వివరాలను వెల్లడించారు. రేగొండ మండలం నారాయణపురం గ్రామానికి చెందిన పెరుగు లింగమూర్తి కుమారుడు సాగు గణేష్ గత ఏడాది నవంబర్ నెలలో అనుమానస్పద స్థితిలో మృతి చెందినట్లు అప్పటి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి కేసు నమోదు చేశారు. పోస్టుమార్టం వివరాలలో అనుమానం రావడంతో విచారణ చేపట్టగా హత్య విషయం వెల్లడైనట్లు సిఐ మల్లేష్ యాదవ్ తెలిపారు. విచారణ చేపట్టగా



మృతుడి తండ్రి హత్య చేసినట్లు నిర్ధారణ కావడంతో నిందితున్ని అరెస్టు చేసినట్లు సిఐ తెలిపారు. వివరాల్లోకి వెలితే..నారాయణపురం గ్రామానికి చెందిన పెరుగు లింగమూర్తి రేగొండ, పరకాల,టేకుమట్ల మండలకేంద్రాలలో సూపర్‌మార్కెట్ వ్యాపారం చేసుకుంటూ జీవిస్తున్నాడు. లింగమూర్తికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. కాగా చిన్న కుమారుడు సాయి గణేష్(23)చదువులో రాణించకపోవడంతో పరకాలలోని సూపర్ మార్కెట్‌ను అప్పగించాడు. సూపర్ మార్కెట్ వ్యాపారం దివాలా తీయడానికి కారణం కొడుకేనని భావించిన లింగమూర్తి చెప్పిన మాట వినడం లేదని ఎలాగైనా అడ్డు తొలగించుకోవాలని పథకం ప్రకారం సాయి గణేష్‌ను హతమార్చాడని చిట్యాల సిఐ తెలిపారు. ఈఘటనలో లింగమూర్తిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు సిఐ పేర్కొన్నారు.

## విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వైర్ అపహరణ

**పోలీసులకు ఫిర్యాదు చేసిన విద్యుత్ అధికారులు**

*నల్లబెల్లి, మే 25, (ప్రభాతవార్త)*

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వైరును గుర్తు తెలియని వ్యక్తులు అపహరించిన సంఘటన మండలంలోని ముచ్చింపుల గ్రామ శివారులో పోచమ్మగుడి పక్కన చోటు చేసుకుంది. పోలీసులు, స్థానిక విద్యుత్ ఏఇ పెద్ది రవళి కథనం ప్రకారం తన వృత్తిలో భాగంగా విద్యుత్ ఏఇ మండలంలోని అన్ని గ్రామాలలో విద్యుత్ సబ్ స్టేషన్‌లతో పాటు ట్రాన్స్‌ఫార్మర్‌లను పర్యవేక్షిస్తున్న క్రమంలో ముచ్చింపుల గ్రామంలోని శనివారం అపహరణకు గురైన ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లి పరిశీలించగా విద్యుత్ స్థంబానికి బిగించి ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ కింద పడి ఉండటంతో అందులోని హెచ్‌డి, ఎల్‌డికి సంబంధించిన వైండింగ్ కాపర్ వైరు సుమారు 38 కిలోలు కనిపించకపోవడంతో దీనిపై గుర్తు తెలియని వ్యక్తులు అపహరించినట్లుగా స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏఈ రవళి ఫిర్యాదు చేయగా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్ఐ రామారావు పేర్కొన్నారు. వీటి విలువ సుమారు రూపాయలు 43వేలు ఉంటుందని ఏఇ రవళి పేర్కొన్నారు.

# తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించండి

**ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి**

*ఎడ్యుకేషన్ కేయూ, మే 25 (ప్రభాతవార్త) :*

కేయూ విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో వరంగల్ నల్గొండ ఖమ్మం గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపుకోరుతూ కేయూ లైబ్రరీలో పశ్చిమ కాంగ్రెస్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డితోపాటు విద్యార్థి యువజన సంఘాలు ప్రచారం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న గెలిపించడం వల్ల విద్యావంతులు, నిరుద్యోగులు, ప్రజల పక్షాన తెలంగాణలో సబ్బండ వర్గాల పక్షాన ప్రశ్నించడాన్ని పోరాడటానికి మండలకు పంపించినట్లు అవుతుందని అన్నారు. ప్రశ్నించే గొంతుక, నిత్యం ప్రజల సమస్యలపై పోరాడే వ్యక్తి గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలను, అరాచకాలను ఎప్పటికప్పుడు ప్రజల ముందు ఉంచి నికార్సైన జర్నలిస్టుగా పేరొందిన తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో పదవ డివిజన్ కార్పొరేటర్ తోట వెంకన్న, డాక్టర్



వలీ ఉల్లాఖాద్రి, మంద వీరస్వామి, తీగల ప్రేమ్‌కుమార్, బండి శ్రీను, సురాసి కృష్ణ, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్వాల కార్తిక్, దుర్గం సారయ్య, కన్నం సునీల్, రాకేష్‌కృష్ణ, కాంగ్రెస్‌పార్టీ సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ గుంటి స్వప్న, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్‌యాదవ్, నాయిని లక్ష్మారెడ్డి, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు సతీష్, పాషా, డా.సురేష్, బీమ వినయ్‌కుమార్, గోవింద్, శ్వేత, యూనివర్శిటీ విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల కోసం పోరాడే నాయకుడు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి

**కార్పొరేటర గందె కల్పన నవీన్**

*పోచమ్మ మైదాన్, మే 25, (ప్రభాతవార్త)*

వరంగల్, నల్గొండ, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సోమవారం జరగనున్న సందర్భంగా 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ శనివారం స్థానిక నాయకులతో కలిసి మమ్మర ప్రచారం నిర్వహించారు. కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి కార్పొరేటర్‌తో పట్టభద్రులను కలిసి మండలిలో పట్టభద్రుల ప్రతినిధిగా పోరాడే నాయకుడు, ప్రజా సేవకుడు అయిన బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, జిల్లా కన్వీనర్ పొట్టి శ్రీనివాస్ గుప్తా, ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, 28వ డివిజన్ అధ్యక్షులు రామిని సుమన్, సీనియర్ నాయకులు కొత్తపల్లి రాజేష్, మురళీధర్ చారి, విటల్, మైదం వీరాస్వామి, క్రాంతి, శ్రీనివాస్, కల్యాణ్, దేవేందర్,లోకేష్, పవన్‌రాజ్, కిరణ్, అజయ్, వెనిశెట్ట రోహిత్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

# విద్యుద్ఘాతంతో దుక్కిటెద్దు మృతి

*పర్వతగిరి, మే 25, (ప్రభాతవార్త)*



విద్యుద్ఘాతంతో దుక్కిటెద్దు మృతిచెందిన సంఘటన పర్వతగిరి మండలంలోని వడ్లకొండ గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన చందసాని శ్రీనివాస్ అనే రైతు ఎద్దు పొలంలో మేతమేస్తూ ఉండగా ఫెయిల్ అయిన విద్యుత్ సర్వీసూ వైరు మీద పడి మృతిచెందినట్లు రైతు తెలిపారు. దుక్కిటెద్దు మృతితో రైతు కన్నీటి పర్యంతమయ్యారు. ఎద్దు ధర రూ. 50వేలు ఉంటుందని ప్రభుత్వం స్పందించి తనను ఆదుకోవాలని శ్రీనివాస్ తెలిపారు.

# పేకాట రాయుళ్ల అరెస్ట్

*బయ్యారం,మే25,(ప్రభాతవార్త)*

మండలంలోని కొత్తపేట గ్రామంలో పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు శనివారం ఉదయం మహబూబాబాద్ డిఎస్పి తిరుపతిరావు ఆదేశానుసారం బయ్యారం ఎస్సై మౌలానా సిబ్బందితో కలసి సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో పేకాట ఆడుతున్న 9మందితో పాటు వారి వద్ద నుండి రూ.40850 నగదు, 5సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకొని వారిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# గుర్తు తెలియని మృతదేహం లభ్యం

*భూపాలపల్లి రూరల్, మే 25, (ప్రభాతవార్త)*



భూపాలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంపూర్ కమలాపూర్ మధ్య అడవిలో ఒక మగ గుర్తు తెలియని మృతదేహం శనివారం లభ్యమైంది. భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం..ఆ మృతదేహం 30నుండి 35సంవత్సరాల మధ్య వయస్సు గల ఒక మగ వ్యక్తిదన్నారు. మృతదేహానికి బ్లూ కలర్ షర్ట్, బ్లాక్ కలర్ ప్యాంట్, రేబాన్ గ్లాస్ నడుముకు బెల్టు, వైట్ కలర్ విమల్ కంపెనీ బనియన్, 80సెంటిమీటర్స్ కలిగి ఉంటారన్నారు. ఎవరైనా గుర్తు పట్టినచో 8712658110, 9849199774 నంబర్లకు సంప్రదించి తెలియజేయాలని సిఐ కోరారు.

# గానుగుపహాడ్ గ్రామంలో బాలుడి ఆత్మహత్య

*జనగామ టౌన్, మే 25 (ప్రభాతవార్త) :*

క్షణికావేశంలో ఆత్మహత్యకు పాల్పడడం రోజురోజుకు పరిపాటిగా మారిపోతుంది. గతంలో ఆర్థిక సమస్యలు, కుటుంబ సమస్యలతో పెద్దలు మానసిక వేదనతో ఆత్మహత్యలకు పాల్పడేవారు ఉండగా ప్రస్తుతం అభం శుభం తెలియని వయసులో కూడా చిన్నారులు ఆత్మహత్యకు పాల్పడుతున్న సంఘటనలు పెరిగిపోతున్నాయి. ఈక్రమంలోనే జనగామ మండలం గానుగుపహాడ్ గ్రామంలో 11సంవత్సరాల వయసుగల బాలుడు బండిరాజుల సంపత్ ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన నెలకొంది. జనగామ ఎస్ఐ సృజన్ తెలిపిన వివరాల మేరకు.. బండిరాజుల ఆంజనేయులు-అనిత దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారని, అందులో పెద్దవాడైన సంపత్(11) నాల్గవ తరగతి చదివే బాలుడు శనివారం సాయంత్రం గానుగుపహాడ్ గ్రామంలో ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉందని, కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# క్రీడాకారులను ప్రోత్సహించడం అభినందనీయం

*గొల్లపల్లి,ప్రభాతవార్త :*



గ్రామీణ ప్రాంతాల్లోని యువతను ప్రోత్సహించి వారిలో దాగివున్న ప్రతిభను గుర్తించి,సామాగ్రి అందజేసి,బిబికె క్రికెట్ టోర్నమెంట్ పేరిట క్రికెట్,వాలీబాల్,కబడ్డీ ముగ్గుల పోటీలు నిర్వహించి క్రీడాకారులకు ట్రోఫీలను అందజేయడం పాత్రికేయుడైన బొమ్మెన కుమార్ అభినందనీయమని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సతీమణి కాంత కుమారి అన్నారు.మండలంలోని బీమ్‌రాజ్‌పల్లి గ్రామంలో గత ఐదు రోజులుగా నిర్వహించినటువంటి బీమ్‌రాజ్‌పల్లి బొమ్మెన కుమార్ క్రికెట్ వాలీబాల్ మహిళలకు కబడ్డీ,ముగ్గుల పోటీలు నిర్వహించగా కాంత కుమారి చేతుల మీదుగా దమ్మన్నపేట,లక్ష్మీపూర్,బీమ్‌రాజ్‌పల్లి విజేతలకు ట్రోపిలను అందజేశారు.ఎస్‌ఎస్‌సిలో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను అందజేశారు.అనంతరం ఆమె మాట్లాడుతూ యువత క్రీడలకు దూరం అవుతున్నారని,మరోవైపు క్రీడాకారులను ప్రోత్సహించి,గెలుపొందిన విజేతలకు నా చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేయడం సంతోషమన్నారు.రాష్ట్ర,జాతీయ క్రీడా పోటీల్లో రాణించి,గ్రామానికి ,జిల్లాకు తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలన్నారు.బార్ అసోసియేషన్ మాజీ జిల్లా అధ్యక్షులు తాండ్ర సురేందర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని మద్య తరగతి కుటుంబంలో జన్మించి పాత్రికేయుడిగా మంచి పేరు సంపాదించుకొని క్రీడాకారులను ప్రోత్సహిస్తూ బహుమతులను ప్రదానంచేయడం అభినందించదగ్గ విషయం అన్నారు.అనంతరం బొమ్మెన కుమార్‌కు క్రీడాకారులు ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు.కాంత కుమారిని బొమ్మెన కుమార్ ఘనంగా సన్మానించారు.లీడ్ ఇండియా రాష్ట్ర శిక్షణ సమన్వయ కర్త తాడూరి శ్రీనివాసచారి,గొల్లపల్లి మండల లీడ్ ఇండియాసమన్వయ కర్త జక్కుల తిరుపతిరావు,బిబికె కార్యక్రమ సమన్వయకర్తగా వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రేవెల్ల సుజాతలింగయ్య, కాంగ్రెస్‌నాయకులు పురంశెట్టి వెంకటేశం, తాడూరి సత్యనారాయణ,కిష్టంపేట రమేష్‌రెడ్డి,పల్లెర్ల వీరేశం,కంది స్వామి,బొమ్మెన నరేంధర్, డీలర్ రాజురెడ్డి,చిర్ర దిలీప్,తడగొండ విజయ్, బొమ్మెన వెంకటేశం,సింగారపు లచ్చయ్య, మహేష్,ఆర్ఆర్ డిజిటల్ రమేష్,సామాల ప్రసాద్,చింతల రవీంధర్,గడప రవి,గౌతంరాజ్ తదితరులు పాల్గొన్నారు.




**కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం**

## నిరుపేద కుటుంబానికి బ్రాహ్మణ సంఘం చేయూత

*కాళేశ్వరం, మే 25, ప్రభాతవార్త*



మహదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామంలో గోదావరి నది వద్ద చిరు వ్యాపారం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న ఇదే గ్రామానికి చెందిన దూనే లక్ష్మయ్య గత వారం ఊపిరితిత్తుల వ్యాధితో మరణించగా వారి కుటుంబానికి నేడు జరిగే 11వ రోజు కర్మ కార్యక్రమారికి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు రామగుండం రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో రూ.6,000/- ఆర్థిక సహాయంతో పాటు నిత్యవసర సరుకులను అందజేశారు. మాడుగుల పవన్ శర్మ, నిట్టూరి నాగేష్ పాల్గొన్నారు.

## డిఎస్పీ రాష్ట్ర కమిటీ సమావేశం

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా కేంద్రంలో జిల్లా సమీక్ష సమావేశం శనివారం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిఎస్పీ రాష్ట్ర కమిటీ తీసుకున్న పలు నిర్ణయాలు,డైరెక్షన్ చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా డిఎస్పీ రాష్ట్ర నాయకులు,ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జీ శ్రీకాంత్ మహారాజ్ హరీష్‌గౌడ్‌లు దిశానిర్దేశం చేశారు.తదనంతరం రాష్ట్ర నాయకులు శ్రీకాంత్ మహారాజ్,హరీష్‌గౌడ్,జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బిఎస్పీ నుండి ముఖ్య నాయకులు ధమ్మ సమాజ్ పార్టీలో చేరినారు.బిఎస్పీ జగిత్యాల జిల్లా కన్వీనర్ ముజాహిద్ ఇబ్రహీంపట్నం మండల బిఎస్పీ నాయకులు కిషోర్ మెట్‌పల్లి మండల బిఎస్పీ నాయకులు శ్రీకాంత్‌లు ధర్మ సమాజ్‌పార్టీలో చేరడం జరిగింది.విశారదన్ మహరాజ్ నాయకత్వంలో పనిచేసి 93 శాతం పీడితుల పక్షాన బిసి,ఎస్సీ,ఎస్టీల అందరం కలిసి బహుజన రాజ్యాన్ని త్వరలో సాధిస్తామని తెలియజేయడం జరిగిందిన.ఈ కార్యక్రమంలో డిఎస్పీ జిల్లా కమిటీ సభ్యులు తిరుపతి చైతన్య గంగరాజాం శివ కోటేశ్,రమేష్,ఉపేంద్ర జీవన్ నరేష్‌బాబు,ప్రవీత్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసీతా,రామచంద్రుల తృతీయ కళ్యాణ మహోత్సవం

*బీర్‌పూర్,ప్రభాతవార్త :*

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం కమ్మునూర్ గ్రామంలో తృతీయ వార్షికోత్సవ సీతారామ చంద్రుల కళ్యాణ మహోత్సవం కార్యక్రమం శ్రీవొద్దిపర్తి మధుకుమార్ ఆచార్యులు సముద్రాల రంగనాథ చార్యులు ఆధ్వర్యంలో అంగరంగ వైబవంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీసీతారాముల దాంపత్య జీవనంలా బార్య భర్తల ప్రేమానురాగాలు ఎలా ఉండాలో రామ లక్ష్మణుల లాగా అన్నదమ్ముల ఎలా కలిసి ఉండాలో రామాంజనేయులు అనుబంధం గురించి మదుకుమార్ ఆచార్యులు,చాలా భాగా వివరించారు.ఈ కార్యక్రమంలో కమ్మునూర్ గ్రామ ప్రజలు,హనుమాన్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సీతారాములకు కళ్యాణం వీక్షించడం జరిగింది.



## ఇరుకు రోడ్లుతో ఇబ్బందులు

**రాసుకునేలా వెళ్తున్న వాహనాలు**

**పార్కింగ్ సదుపాయం లేని వ్యాపార సంస్థలు**

**ఇరువైపులా రోడ్డుపై వాహనాల నిలిపివేత**

*బీర్‌పూర్,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలో తుంగూర్ గ్రామం మండలంలోనే అతిపెద్ద గ్రామం అభివృద్ధిలో వేగంగా దూసుకుపోతున్న గ్రామం కానీ ఇరుకు రోడ్లతో వచ్చిపోయే వాహనదారులు చాలా ఇబ్బంది పడుతున్నారు.పూర్తి వివరాల్లోకి వెళితే బీర్‌పూర్ మండలంలో కలమడుగు బ్రిడ్జి కట్టినప్పటి నుండి జగిత్యాల నుండి అదిలాబాద్ వరకు వాహనాల రాకపోకలు ఎక్కువగా పెరిగాయి.దానితో పాటు మండలం మద్యలో గ్రామంగా తుంగూర్ వేగంగా అభివృద్ధి చెందింది.కానీ బస్టాండ్ ఏరియాలో బస్టాప్ నుండి కొల్వాయి వెళ్లే దారిలో రోడ్డుకు ఇరువైపులా వాహనాలు నిలిపి ఉండడం,బస్టాప్ ఏరియాలో హోటల్ దుకాణాదారుల దగ్గర రద్దీ ఎక్కువ ఉండడం మోటార్ సైకిల్,వాహనాల రోడ్డుకి ఇరువైపులా నిలిపి ఉంచడం,బస్టాప్ ముందరే ఆటోలు నిలిపి ఉంచడం వలన రోడ్డు ఇరుకుగా మారి వన్‌వే రోడ్డు లాగా కనిపిస్తుండడంతో ఒకేసారి ఎదురు ఎదురుగా వచ్చే వాహనాలు వెళ్లలేక రాసుకునేలా ప్రమాదాలు జరిగేలా ఉన్నాయి.వేగంగా వచ్చే వాహనాలదారులతో ఏ సమయంలో ఎం ప్రమాదం జరుగుతుందో అనే ఆందోళనలో తుంగూర్ ప్రజలు ఉన్నారు.ఇప్పటికైనా ఎలాంటి ప్రమాదాలు జరగకముందే అధికారులు మేల్కొని తుంగూర్ బస్టాప్ ఏరియాలో రోడ్డుకు ఇరువైపులా వాహనాలు నిలపకుండా కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుచున్నారు.

## ఘనంగా ముగ్గుల పోటీ

*గొల్లపల్లి,ప్రభాతవార్త :*

మండలంలోని బీమ్‌రాజ్‌పల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి భీమ్‌రాజ్‌పల్లి బొమ్మెన కుమార్ టోర్నమెంట్ (బిబికె) ముగ్గుల పోటీలు నిర్వహించింది.కీ.శే కంది లక్ష్మినర్సమ్మ,నారాయణ,బొమ్మెన ఎంకమ్మ,బుచ్చయ్య,ఎరసాని రాజయ్య జ్ఞాపకార్థంగా ముగ్గుల పోటీలు నిర్వహించగా మహిళలు,యువతులు రంగవల్లులు వేశారు.విజేతలుగా సామాల అలేఖ్య,గుర్రం నవ్య,కళ్లెం సంధ్య,రేవెల్ల అఖిల ప్రదమ, ద్వితీయ, తృతీయ విజేతలుగా నిలిచారు.ఈ కార్యక్రమంలో బొమ్మెన నరేందర్,ముక్తామని,కంది స్వామి,రాయలింగు,జలేందర్,రూపేష్,ఆర్ఆర్ డిజిటల్ రమేష్,రేవెల్ల గంగయ్య,తదితరులు పాల్గొన్నారు.

## అధ్యక్ష పదవికి నాయిని శ్రీనివాస్ రాజీనామా..!

*కాటారం, మే 25, ప్రభాతవార్త*



కాటారం గ్రామంలో గృహ నిర్మాణాల కోసం ఇసుక కొరత ఉన్నందున ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ట్రాక్టర్ వేల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి రాజీనామా చేసినట్లు కాటారం మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. ట్రాక్టర్ అసోసియేషన్‌లో ట్రాక్టర్ ఓనర్లతో సమావేశాన్ని ఏర్పాటు చేసి వారు మాట్లాడారు. విలాసాగర్ మానేరువాగు, లోకల్ వాగుల నుండి ఇసుక సరఫరా చేయడం ఇబ్బందిగా ఉన్న నేపథ్యంలో గ్రామ ప్రజలకు ఇసుక సరఫరా చేయలేకపోతున్నామని అన్నారు. కావున ప్రజల ఇబ్బందులను తమ సమస్యగా భావించి ట్రాక్టర్ అసోసియేషన్ పదవికి రాజీనామా చేసినట్లు నాయిని శ్రీనివాస్ వెల్లడించారు. కాటారం గ్రామంలో నెలకొన్న ఇసుక కొరతకు ట్రాక్టర్ యూనియన్ అసోసియేషన్‌కు ఎలాంటి సంబంధం లేదని వారు తెలిపారు.

## విత్తనాల కొనుగోళ్లలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి

**-కాటారం మండల వ్యవసాయాధికారి గిరి రామకృష్ణ**

*కాటారం, మే 25, ప్రభాతవార్త*



విత్తనాలు కొనుగోలు విషయంలో రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కాటారం మండల వ్యవసాయాధికారి గిరి రామకృష్ణ అన్నారు. లూజుగా ఉన్న సంచులలో ఉన్న విత్తనాలను కొనుగోలు చేయరాదని అన్నారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణం నుంచి రసీదును తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. విత్తన ప్యాకెట్ మరియు బిల్లును పంటకాలం పూర్తయ్యే వరకు భద్రంగా దాచుకోవాలన్నారు. వ్యవసాయశాఖ ద్వారా గుర్తింపు పొందిన అధీకృత డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. హెచ్‌టి కాటన్(కలుపు మందును తట్టుకునే ప్రత్తి రకం) పంటలను విత్తడం నేరము/సాగు చేయడం నేరమని అన్నారు.

# అవాంతరాలను తొలగించి నాలా పనులు వేగవంతం చేయాలి

**-కలెక్టర్ సిక్తాపట్నాయక్**

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:



రాజీవ్‌నగర్ నుండి బొక్కలగడ్డ వరకు ఎలాంటి అక్రమ నిర్మాణాలు ఉన్న వెంటనే వాటిని తొలగింపు చర్యలు చేపట్టి నయీమ్‌నగర్ నాలా నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేటర్ కమీషనర్ అశ్వినితానాజీ వాకడేతో కలిసి నయీమ్‌నగర్ నాలా నిర్మాణ పనులపై రెవిన్యూ, మున్సిపల్, టౌన్‌ప్లానింగ్, సర్వే, సాగునీటి పారుదల, ఇతర శాఖల అధికారులతో శనివారం కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నయిమ్‌నగర్ నాలా నిర్మాణ పనులకు సంబంధించిన వివరాలను, ఎదరువుతున్న ఇబ్బందులును ఆయా శాఖల అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ మాట్లాడుతూ నగర ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు నయీమ్‌నగర్ నాలా పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రానున్న వర్షాకాలం దృష్ట్యా వరద ప్రభావంతో నగర ప్రజలు ఇబ్బందులు పడకుండా నయీమ్‌నగర్ నాలా నిర్మాణ పనులను గడువులోపు పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలన్నారు. నాలా ఆక్రమణల తొలగింపు చర్యలు వెంటనే చేపట్టాలన్నారు. ఏవైనా ఇబ్బందులు ఎదురైతే తమ దృష్టికి తీసుకురావాలని అధికారులను సూచించారు. నగర ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు నాలా స్థలం ఆక్రమణల తొలగింపు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, గ్రేటర్ వరంగల్ ఈఈ రాజయ్య,ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ కార్యాలయాలకు 26, 27 సెలవు

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:



వరంగల్-ఖమ్మం- నల్గొండ శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గంలో ఓటర్లయిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఈ నెల 27న ప్రత్యేక క్యాజువల్ లీవ్ ఓటు హక్కు ఉన్న ప్రైవేటు యాజమాన్యాలు, వ్యాపార, వాణిజ్య పారిశ్రామిక సంస్థల్లో పనిచేసే పట్టభద్రులు ఓటు హక్కును వినియోగించుకునేందుకు గాను ఆయా యాజమాన్యాలు వెసులుబాటు కల్పించింది. పోలింగ్ కేంద్రాలు ఉన్న విద్యాసంస్థలు/ ప్రభుత్వ కార్యాలయాలకు ఈ నెల 26, 27న ఫెయిడ్ హాలిడే ఉన్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పి.ప్రావీణ్య తెలిపారు.

## ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో హైకోర్టు అడ్వకేట్ కర్నే రవిని గెలిపించాలి

ప్రభాతవార్త-బాలసముద్రం:



నల్లగొండ-వరంగల్-ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో హైకోర్టు అడ్వకేట్ కర్నే రవి సీరియల్ నెంబర్ 4పై మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని యంసిపిఐ(యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాదగోని రవి పిలుపునిచ్చారు. మే 27వ తేదిన జరుగనున్న పట్టభద్రుల ఉప ఎన్నికల్లో హైకోర్టు అడ్వకేట్ గర్నెరవికి నెంబర్ 4పై మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని, యంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ పట్టభద్రులందరికి పిలుపునిచ్చారు. యంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ సభ్యులు అమరజీవి కే.మాసుమ్ సంతాప సభ మే 29వ తేదిన కుత్బుల్లాపూర్ గాంధీనగర్‌లో నిర్వహించాలని, బహుజన రాజ్యాధికారం కోసం ఏర్పడ్డ బహుజన లెఫ్ట్‌ఫ్రంట్‌ను బలోపేతం చేయాలన్నారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని బిఎల్ఎఫ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రం షోయబ్ హాల్‌లో మే 30న రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వస్కుల మట్టయ్య, వరికుప్పల వెంకన్న, నజీర్, మంద రవి, వస్కుల సైదక్క, రాష్ట్ర కమిటీ సభ్యులు పోతుగంటి కాశీ, కుసుంబ బాబురావు, మైదంశెట్టి రమేష్, రాజశేఖర్, గుండెబోయిన చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో రాకేష్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

ప్రభాతవార్త- బాలసముద్రం:



వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఉప ఎన్నికల్లో ఏనుగుల రాకేష్‌రెడ్డిని అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని దాస్యం వినయ్‌భాస్కర్ పిలుపునిచ్చారు. శనివారం టిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన ప్రెస్‌మీట్‌లో దాస్యం వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ పట్టభద్రులు ఉప ఎన్నికల్లో పెద్దల సభకు విద్యావంతుడు మేధావి, విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలపై ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతుక ఏనుగుల రాకేష్‌రెడ్డిని గెలిపించాలని పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు. ఏనుగుల రాకేష్‌రెడ్డి మాట్లాడుతూ తనను ఎన్నికల్లో గెలిపిస్తే 34 అసెంబ్లీ స్థానాల్లో ఉన్న ప్రజాసమస్యలపై పెద్దల సభలో మాట్లాడుతానని అలాగే విద్యార్థి సమస్యలపై, నిరుద్యోగుల సమస్యలపై పోరాడుతానని, ఫీజురియంబర్స్‌మెంట్, నిరుద్యోగ భృతి, ప్రజా సమస్యలపై అన్నిటిపై ప్రశ్నించే గొంతుగా తనవంతు కర్తవ్యాన్ని నిర్వహిస్తానని వరంగల్, నల్లగొండ ఖమ్మం జిల్లాలో ఉన్న పట్టభద్రులు ఆలోచించి ఓటువేయాలని అన్నారు.

## రాయపర్తి మండల కేంద్రంలో జోరుగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

రాయపర్తి, మే 25, ప్రభాతవార్త :



రాయపర్తి మండల కేంద్రంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి డోర్ టు డోర్ గ్రాడ్యుయేట్స్ కలిసి వాళ్లకు ఓటు ఏ విధంగా చేయాలని వివరించారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన తీన్మార్ మల్లన్నకు రెండో నెంబర్ గుర్తుపై మొదటి ప్రాధాన్యత ఓటు ఒకటి వేసి గెలిపించగలరని, గ్రాడ్యుయేట్ ఓటర్లను అభ్యర్థించినారు. ఇట్టి ప్రచారంలో భాగంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అమ్మ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు, ఈదులకంటి రవీందర్ రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు ఊగామునిత, బీసీ సెల్, ఎస్టీ సెల్, మైనార్టీ సెల్, మండల అధ్యక్షులు, మచ్చ కుమార్ స్వామి, గుగులోత్ శ్రీనివాస్, అగ్రోస్, మండల యూత్ అధ్యక్షులు మొహమ్మద గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చ రమేష్ పిఎసిఎస్ డైరెక్టర్ కుంట రమేష్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి, సీనియర్ నాయకులు, మచ్చ నిలయ, గ్యార బిక్షపతి, పాల్వంచ కోటేశ్వర్, గోవర్ధన్ రెడ్డి, మాచర్ల ప్రభాకర్, రఫీ, గుగులోతు విజయ్ కుమార్, మాల్యాల నరసింహామూర్తి, అయిత కమలాకర్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఉబ్బని నవీన్ యూత్, కోతి కళ్యాణ్, సచిన్ ముద్ర బోయిన నాగరాజు, రాయపర్తి టౌన్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాలన విభాగం అభివృద్ధికి పరిశోధకుల కృషి

ఎడ్యుకేషన్ కేయూ, మే 25 ప్రభాతవార్త :



కేయూలోని ప్రభుత్వ పాలన, మానవ వనరుల విభాగంలో పరిశోధక విద్యార్థులు భూక్య రమేష్, జీడి కనకయ్య, న్యాతాని సుధీర్‌కుమార్ ప్రభుత్వ విభాగం అభివృద్ధిలో భాగంగా రూ.40వేల విలువచేసే ఏసీ యంత్రాన్ని శనివారం విభాగానికి విరాళంగా ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా విభాగాధిపతి ప్రొ.పెదమళ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా పరిశోధక విద్యార్థులు పూర్వ విద్యార్థులు విభాగం అభివృద్ధిని కాంక్షించి విభాగంలో సీసీకెమెరాల ఏర్పాటు డిజిటల్ లైబ్రరీ, ర్యాంపుల నిర్మాణం మొదలగు అభివృద్ధి కార్యక్రమాలకోసం తమవంతు సహాయంగా విరాళాలు ఇవ్వడం జరిగిందని, అదేవిధంగా పూర్వ విద్యార్థులు పరిశోధక విద్యార్థులు విభాగం అభివృద్ధికై చేస్తున్న కృషిని శ్రీనివాసరావు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో విభాగం సీనియర్ ఆచార్యులు ప్రొ.తోపుచర్ల యాదగిరిరావు, డా.ఆకుతోట శ్రీనివాసులు, డా.చీకటి శ్రీనివాసు, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించండి

**-పశ్చిమ కాంగ్రెస్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి**

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:



కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో వరంగల్, నల్గొండ, ఖమ్మం గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు కోరుతూ కాకతీయ యూనివర్సిటీ లైబ్రరీలో పశ్చిమ కాంగ్రెస్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డితో పాటు విద్యార్థి యువజన సంఘాలు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న గెలిపించడం వల్ల విద్యావంతులు నిరుద్యోగులు, ప్రజల పక్షాన తెలంగాణలో సబ్బండ వర్గాల పక్షాన ప్రశ్నించడాన్ని పోరాడటానికి మండలికి పంపించినట్లవుతుందని అన్నారు. ప్రశ్నించే గొంతుక నిత్యం ప్రజల సమస్యలపై పోరాడే వ్యక్తి, గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలను, అరాచకాలు ఎప్పటికప్పుడు ప్రజల ముందు ఉంచి నిక్కైన జర్నలిస్టుగా పేరొందిన తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పదవ డివిజన్ కార్పొరేటర్ తోట వెంకన్న, డా.వలిఉల్లాఖాద్రీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి చక్రం అవార్డులు అందుకున్న ఆర్టీసి ఉద్యోగులు

ప్రభాతవార్త- బాలసముద్రం:



శనివారం హనుమకొండ డిపోలో జనవరి 2024 ఫిబ్రవరికి గాను ప్రగతి చక్రం అవార్డులు డిపో మేనేజర్ ధరమ్‌సింగ్ డిపో ఉద్యోగులకు అందజేశారు. విధి నిర్వాహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన డ్రైవర్లు, కండక్టర్లు, గ్యారేజ్ సిబ్బందికి డిపో మేనేజర్ ధరమ్‌సింగ్ చేతుల మీదుగా ఈ అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ ధరమ్‌సింగ్ మాట్లాడుతూ ఇటువంటి అవార్డులు ప్రతి ఒక్కరికి రావాలని, అలాగే డిపోకి మంచి పేరు తీసుకొచ్చి రాష్ట్రంలోనే హనుమకొండ డిపో ఉత్తమ డిపోగా తీర్చిదిద్దాలని ఉద్యోగులను కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ నజియాబేగం, ఎల్‌హెచ్ పాపారావు, ఏడీసీలు సెక్యూరిటీ సిబ్బంది, కండక్టర్లు డ్రైవర్లు గ్యారేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలో విద్యావంతులకే పట్టం కట్టాలి

### బిఆర్ఎస్ తోనే తెలంగాణ రాష్ట్రాభివృద్ధి
### రాకేశ్‌రెడ్డి గెలుపుకై పట్టభద్రులు కృషి చేయాలి
### ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేశ్ రెడ్డిని గెలిపించుకోవాలి
### బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు డా.అమర్ సింగ్



**ములుగు, మే 24, ప్రభాతవార్త :** ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగు రాకేష్ రెడ్డి ఉన్నత విద్యావంతుడని అతని గెలుపుకై ప్రతి ఒక్క పట్టభద్రుడు కృషి చేయాలని ములుగు మండలంలోని కాశిందేవి పేట గ్రామ కమిటీ అధ్యక్షులు డా. అమర్ సింగ్ అన్నారు. ములుగు మండలంలోని పలు గ్రామాలలో ఆయన గత వారం రోజులుగా విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. తాను ఒక డాక్టరేట్ ఉన్నత విద్యావంతుడైనందున రాకేశ్ రెడ్డి గురించి పూర్తి అవగాహన ఉన్నందున బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, పట్టభద్రులు ఆయన గెలుపుకు పాటుపడాలని తెలిపారు. ములుగు బిఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగు రాకేశ్ రెడ్డిని ఎలాగైన గెలిపించాలనే తపనతో రేయనక పగలనక పట్టభద్రులను కలుస్తూ రాకేష్ రెడ్డికి ఓటు వేయాలని కోరుతున్నారు. ఈ సందర్భంగా పట్ట భద్రులను కలుస్తూ బారాసా పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగు రాకేష్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకొకి అభివృద్ధి పథంలో ముందుకు పోవాలని కోరారు. ఉన్నత విద్యావంతుడు, ప్రధానంగా సాఫ్ట్‌వేర్ రంగంలో ఎన్నో దేశాల్లో ఉద్యోగాలు చేసి ప్రజా సేవకే తన జీవితం అంకితమని రాజకీయ రంగప్రవేశం చేశారని అమర్ సింగ్ అన్నారు. రాకేష్ అన్న గెలుపు విద్యావంతుల జీవితాల్లో వెలుగులు నింపుతాయని, ప్రశ్నించే గొంతుక మన రాకేశన్న అని ఆయన పేర్కొన్నారు. అలాంటి వ్యక్తిని మనం గెలిపించుకొని మన తరపున ప్రభుత్వంపై సమస్యల గురించి ప్రశ్నించి పరిష్కారం చేసేలా చూడాలని ఆయన తెలిపారు. ఉన్నత విద్యావంతుడు, ప్రశ్నించడంలో ఉద్ధండుడు, ప్రజా సేవలో మంచి పేరు ప్రతిష్టలు సంపాదించారని అన్నారు. ఈ నెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి (1) ప్రాధాన్యత ఓటు రాకేశ్ రెడ్డికి వేసి గెలిపించాలని ఆయన కోరారు.

## గోవిందరావుపేట లో ఎమ్మెల్సీ ఎన్నికల విస్తృత ప్రచారం

### మండల పార్టీ అధ్యక్షుడి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం
### రాకేశ్ రెడ్డి గెలుపే లక్ష్యంగా మూకుమ్మడి ప్రచారం
### పట్టభద్రులకు అవగాహన కల్పించి, మోటివేట్ చేస్తున్న
### ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగు రాకేశ్ రెడ్డి ని గెలిపించుకుంటాం
### బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ రావు
### బిఆర్ఎస్ మండల అధ్యక్షులు లకావత్ నర్సింహా నాయక్
### ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి, జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి
### ఎమ్మెల్సీ ములుగు ఇంచార్జీ, అసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మీ



ములుగు, మే 25, ప్రభాతవార్త : ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల నేపథ్యంలో ములుగు జిల్లాలోని గోవిందరావుపేట మండల అధ్యక్షుడు లకావత్ నర్సింహా నాయక్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకుల మర్రి లక్ష్మణ్ రావు, జిల్లా ఇంచార్జీ, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మీ, గోవిందరావుపేట ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి, గ్రంథాలయ కమిటీ మాజీ అధ్యక్షుడు పోరిక గోవింద నాయక్ లు స్థానిక నేతలతో కలిసి ముమ్మర ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సమితి అభ్యర్థి ఉన్నత విద్యావంతుడు ఏనుగు రాకేశ్ రెడ్డి నిజమైన ప్రజా సేవకుడని ఆయనకు పట్టభద్రులు ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు. కాంగ్రేస్ ప్రభుత్వం ఐదు నెలల కాలంలో తప్పుడు హామీలతో గద్దెనెక్కి వాటిని నెరవేర్చడంలో విఫలమయ్యారని తెలిపారు.

ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విజ్ఞుడైన ప్రతి పట్టభద్రుడు ఉన్నత విద్యావేత్త, సామాజిక సేవకుడు ఏనుగు రాకేశ్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బొల్లం శివ, ఫక్రుద్దీన్, మాజీ సర్పంచ్ దేవ నాయక్, మాజీ ఉప సర్పంచ్ అల్లంనేని హనుమంత రావు, వాగా నాయక్, మోహన్ రాథోడ్, సూరినేని రవీందర్, రుద్రబోయిన మల్లేష్ గౌడ్, ఈర్ల అజయ్, మాదాసు గురునాథ్, సమవరపు గాంధీ, ఇంద్రారెడ్డి, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## విత్తనాల కొనుగోలులో రైతులు జాగ్రత్తలు పాటించాలి

**కామేపల్లి, మే 25 ప్రభాతవార్త:** విత్తనాల కొనుగోలులో రైతులు తగిన జాగ్రత్తలను పాటించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎం.విజయ నిర్మల, ఏడిఏ ఏ.శ్రీనివాసరావు, ఏవో బి.తారాదేవి కోరారు. కామేపల్లి, తాళ్లగూడెం, నెమలిపురి, కెప్టెన్ బంజర, పొన్నెకల్లు, జగన్నాథతండ, టేకులతండ గ్రామాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని రైతులకు అవగాహన కార్యక్రమాలను శనివారం నిర్వహించారు. రైతులకు విత్తనాల కొనుగోళ్లలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పచ్చిరొట్ట ఎరువుల ఉపయోగాలు, వరిలో నేరుగా విత్తుకునే విధానంపై పలు సూచనలు చేశారు. నకిలీ విత్తనాల అప్రమత్తంగా ఉండాలని వినూత్న రీతిలో చేపట్టిన ఆటో క్యాంపెనింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రైతులకు నకిలీ విత్తనాలను కొని రైతులు మోసపోవద్దని తప్పనిసరిగా తెలంగాణ ప్రభుత్వం వారిచే లైసెన్స్ జారీ చేయబడిన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేసి తగిన రసీదులు తీసుకోవాలని అవగాహన కల్పించారు. విత్తనాలను కొనుగోలు చేసేటప్పుడు రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలని విత్తన ప్యాకెట్ల మీద ఉన్న లేబుల్ వివరాలు తయారీ తేదీ, ముగింపు తేదీ, లాట్ నంబర్ వివరాలను చూసి కొనుగోలు చేసుకోవాలని, అడ్వాన్స్ బుకింగ్ ల కోసమని గ్రామాల్లో తిరుగుతూ ప్రలోభాలకు గురి చేసే అపరిచిత వ్యక్తుల నుంచి ఎటువంటి విత్తనాలను కొనుగోలు చేయరాదని, మిరప విత్తనాల లో వైరస్ ను తట్టుకునే రకాలు మూడు సంవత్సరాల పంట కాలం ఉన్న రకాలకు ఎలాంటి శాస్త్రీయ ఆధారాలు లేనందున అవి అమ్మే వారి పట్ల తగిన జాగ్రత్తలను పాటించాలని, బిటి 3 హెర్బిసైట్ టోలరెంట్ పత్తి విత్తనాలను అపరిచిత వ్యక్తుల ద్వారా కొనుగోలు చేసి మోసపోవద్దని, అలాంటి సాగు చేయడం నేరం అని అవగాహన కల్పించడం అయినది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు జి.ఉష, షేక్ మున్నీ, బానోత్ జగదీశ్వర్, బి. మహేష్, కిన్నెర ప్రతిభ, బి.శ్రీకన్య రైతులు నల్లమోతు రవి, సిఇవోగాదె నాగయ్య, పెద్ద బుచ్చయ్య, చిన్న బుచ్చయ్య, అంగడాల వెంకటేశ్వర్లు, కంపసాటి సురేష్, సైదులు పాల్గొన్నారు.

## రామప్పను దర్శించుకున్న ఎమ్మెల్యే కోవా లక్ష్మీ

### రాకేశ్ రెడ్డి గెలుపుకై ప్రత్యేక పూజలు
### కోవా లక్ష్మీతో ప్రచారంలో భూక్య జంపన్న

వెంకటాపూర్, మే 25, ప్రభాతవార్త : ఖమ్మం, వరంగల్, నల్గొండ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల సందర్భంగా ములుగు జిల్లా ఇంచార్జీగా నియామకమైన అసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మీ గత వారం రోజులుగా ములుగు జిల్లాలోని పలు మండలాల్లో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగు రాకేశ్ రెడ్డి గెలుపుకై ముమ్మరంగా ప్రచారం చేశారు. ఎన్నికల ప్రచారం చివరి రోజున వెంకటాపూర్ మండలంలో ప్రచారం ముగించుకొన్న అనంతరం బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న నాయక్ తో కలిసి శనివారం రామప్ప దేవాలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఏనుగు రాకేశ్ రెడ్డి గెలువాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా జిల్లా ఆర్గనైజర్ నాజర్ ఖాన్, రాజేందర్, రాజు, మురళి, గణేష్, సరస్వతి, సరళ, శ్రీకాంత్, నవ్య, శ్రీధర్, భీష్మేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.






## ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేశ్ రెడ్డిని గెలిపించాలి

### పట్టభద్రులతో ముఖాముఖి కార్యక్రమంలో
### బిఆర్ఎస్ నాయకులు గండ్రకోట సుధీర్ యాదవ్



**ములుగు, మే 25, ప్రభాతవార్త :** బిఆర్ఎస్ ములుగు జిల్లా సీనియర్ నాయకులు గండ్రకోట సుధీర్ యాదవ్ ములుగు జిల్లా కేంద్రంలో ఎమ్మెల్సీ బిఆర్ఎస్ ఎన్నికల అభ్యర్థి ఏనుగు రాకేశ్ రెడ్డి గెలుపు కోసం అహర్నిశలు పాటుపడుతున్నారు. ములుగు పట్టణంలోని ప్రముఖ ప్రైవేటు విద్యాసంస్థల టీచర్స్ పట్టభద్రులతో ఉన్నత విద్యావంతులతో శనివారం ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పట్టభద్రులను, విద్యావంతులను, ఉద్యోగులను చైతన్య పరుస్తున్నాడు. ఈ సందర్భంగా గండ్రకోట సుధీర్ యాదవ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ నేత కేసిఆర్ బలపరిచిన పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేశ్ రెడ్డిని గెలిపిస్తే పట్టభద్రుల సమస్యలపై ప్రభుత్వంలో గళమెత్తుతాడని తెలిపారు. విద్యావ్యవస్థ పట్ల సంపూర్ణ అవగాహన ఉన్న స్థానిక యువనాయకుడు, పోస్టు గ్రాడ్యుయేషన్ తో బిఆర్ఓస్ పార్టీలో చేరి ప్రజా సేవకే అంకితమవుతున్న గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ దంపతులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. ఏనుగు రాకేశ్ రెడ్డి సీరియల్ నెంబర్ 3 పైన మీ అమూల్యమైన మొదటి (1) ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించుకోవాలని సుధీర్ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, పట్టభద్రులు, ఎనగందుల వెంకటేష్, ఎనగందుల శ్రావణ్, మేర్గు సంతోష్, మేరుగు నగేష్, అజ్మీరా రాజు నాయక్, చాంద్ పాషా, తుల విజయ్, చుక్క నరేష్, అనిల్, వినిల్ తదితరులు పాల్గొన్నారు.

## పచ్చిరొట్ట విత్తనాలు పంపిణి

*పెనుబల్లి, మే 25, ప్రభాతవార్త*

పెనుబల్లి, కారాయిగూడెం గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సత్తుపల్లి సహాయ వ్యవసాయ సంచాలకులు ఉల్లోజు నరసింహారావు శనివారం పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీలుగులు 30 కేజీలు రూ. 1116లు, జనుము 40 కేజీలు రూ. 1448 లకు మాత్రమేనని, ప్రతి రైతు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి యం. రాజు, మండల వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**కల్లూరు, మే 25, ప్రభాతవార్త**

కల్లూరులో ఆదివారం ఉదయం నుంచి మధ్యాహ్నం గం. 12.00ల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ అధికారి గణేష్ తెలిపారు. టౌన్ ఫీడర్ 1 పరిధిలో కల్లూరు, నారాయణపురం గ్రామాలలో 4 వేల మంది విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని, వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## పచ్చదనం పెంపుదలకు మన నర్సరీ

**కామేపల్లి, మే 25 ప్రభాతవార్త:**

పచ్చదనం పెంపుదలకు మన ఊరు మన నర్సరీలు ఎంతగానో దోహదపడుతున్నాయి. బాసిత్ నగర్, జగన్నాథ్ తండ పంచాయతీలలో నర్సరీలలో పూలు, పండ్లు, నీడను ఇచ్చే మొక్కలు ఆశాజనకంగా పెరుగుతున్నాయి. ఒక్కొక్క నర్సరీలో 5వేల మొక్కలపెంపకాన్ని చేపట్టారు. పంచాయతీ వారు వర్షాలు కురిసాక ఇంటింటికి మొక్కల పంపిణీ, రహదారులకు ఇరువైపులా అవెన్యూ ప్లాంటేషన్ చేపట్టనున్నారు. నర్సరీ లలో నిమ్మ, దానిమ్మ, వేప, చింత, గానుగ, మామిడి తదితర మొక్కలను పెంచుతున్నారు. మొక్కల పెంపకం విషయమై ఫీల్డ్ అసిస్టెంట్ మాలోత్ కృష్ణ ప్రత్యేక చొరవ చూపుతున్నారు. అదే విధంగా బాసిత్ నగర్ చెరువులో పూడికతీత పనులు, చెక్‌డాంలో పూడికతీయుత పనులను నిర్వహిస్తు న్నారు. దాదాపు 350 మంది కూలీలు పనులలో పాల్గొంటున్నారు.

# మల్లూరు శ్రీహేమాచల క్షేత్రంపై పూజలు

శ్రీశిఖాంజనేయ స్వామికి అభిషేకం

ఘనంగా సాయంత్రం సదస్యం

కొనసాగుతున్న అన్నధాన కార్యక్రమం

**మంగపేట మే25, ప్రభాతవార్త**

మంగపేట మండలంలోని మల్లూరు గుట్టపై ఉన్న శ్రీహేమాచల లక్ష్మీనర్సింహా స్వామి బ్రహ్మోత్సవాలు గత వారం రోజులుగా వైభవంగా నిర్వహిస్తున్నారు. బ్రహ్మోత్సవాల్లో బాగంగా గుట్టపైకి నడక దారిలో ఉన్న శ్రీశిఖాంనేయ స్వామి వారికి పాలాభిషేకం చేశారు. సాయంత్రం మండపంలో ఉత్సవ విగ్రహాలకు సదస్యం నిర్వహించారు. మల్లూరు శ్రీహేమాచల క్షేత్రంపై వైభవంగా బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. ఉదయం 5గంటల నుండే ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. లక్ష్మీనృసింహా స్వామి ఉగ్రరూపంలో తిరుగుతున్న సమయంలో మల్లూరు గుట్టపైకి చేరుకోగానే ఆగుట్టపై ఎటువంటి అలజడి లేక పోవడాన్ని గమనించిన లక్ష్మీనృసింహా స్వామి ఎందుకు అని గమనించిన స్వామి వారికి ఈగుట్టపై ఆంజనేయ స్వామి ఉన్నారని తెలుసుకున్నారని అందుకే మల్లూరు గుట్ట అంత శక్తివంతగా ఉందని చరిత్ర చెప్తుంది. అందుకే బ్రహ్మోత్సవాల్లో బాగంగా శిఖాంజనేయ స్వామికి అభిషేకం చేశారు. సాయంత్రం మండపంలో ఉత్సవ విగ్రహాలకు సదస్యం(వేదాశీర్వచనం) నిర్వహించారు. కళ్యాణం అనంతరం ఉత్సవ విగ్రహాలకు సదస్యం రోజున ఆశీర్వచన ం అనంతరం ఉంజాల్‌సేవ నిర్వహించారు. మల్లూరు గుట్టపై గత మూడు రోజులుగా భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్నధాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.



ఈకార్యక్రమంలో భద్రాచలం వేద పండితులు, మల్లూరు పూజారులు తదితరులు పాల్గొన్నారు.





# శ్రీహరి వసంతోత్సవ హేల





పాకాలవాగులో చక్రస్నానం

అలంరించిన శేషవాహన సేవ

**గూడూరు, మే 25, ప్రభాతవార**

గూడురులోని శ్రీలక్ష్మినారాయణస్వామి ఆలయంలో కొనసాగుతున్న బ్రహోత్సవాల వేడుక భక్తులను అలరిస్తుంది. చివరిరోజు శనివారం ఉదయం నుండి రాత్రి వరకు కొనసాగిన కార్యక్రమాలు భక్తులకు కన్నుల పండుగ చేశాయి..ఉదయం దోపు సేవలో బాగంగా స్వామివారి సేవలు పట్టణంలోని ప్రధాన వీధుల ద్వార కొనసాగాయి. ఊరేగింపు తరువాత ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన వసంతోత్సవంలో మహిళా భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. అనంతరం స్వామివారికి పంచామృత అభిషేకాలు, సుగంధ ద్రవ్య అభిషేకాలు నిర్వహించారు. అనంతరం పట్టణం సమీపంలోని పాకాలవాగులో స్వామివారి చక్రతీర్ద కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వాగు వరకు తరలి వెళ్ళిన భక్తులు ఈ వేడుకను చూసి పులకరించి పోయారు. అనంతరం తీర్ధప్రసాద వితరణ జరిగింది. ఈ నాటి కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రమేస్ నాయక్, కార్యదర్శి వేణుమాదవ్‌రెడ్డిలతోపాటు పలువురు కమిటీ భక్తలు పాల్గొన్నారు.





## తీన్మార్ మల్లన్నను గెలిపించాలి

**మధిరరూరల్, మే 25, ప్రభాతవార్త:**

ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ శనివారం మండలంలోని ఖాజీపురం గ్రామంలో కాంగ్రెస్ నాయకులు విస్తృతంగా ప్రచారం చేశారు.

పట్టభద్రులను కలుసుకొని ఓట్లు అభ్యర్థించారు. మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కరీముల్లా, పయాజ్, అయేషా కమాల్ పాల్గొన్నారు.



ఏటూరునాగారం వార్త

మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

## ఘనంగా ఓడ బలిజ సేవా సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఏటూర్‌నాగారం, మే 25, ప్రభాతవార్త:**

ఏటూర్‌నాగారం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఓడ బలిజ సేవా సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఓడగూడెంలో ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి గార పోశాలు, గ్రామ అధ్యక్షులు అంగాల వీరన్న, గ్రామ కోశాధికారి పానెం సాంబశివరావు, గ్రామ కార్యదర్శి రాందాసు సత్యనారాయణ, గ్రామ మహిలా అధ్యక్షురాలు బోట తిరుపతమ్మ, ఓడ బలిజ కుల పెద్దలు, సంఘం నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకులకు తీవ్ర గాయాలు

**కామేపల్లి, ప్రభాతవార్త:**

రోడ్డు ప్రమాదంలో ఇరువురు యువకులకు తీవ్ర గాయాలు అయిన సంఘటన కామేపల్లి మండలం కొత్త లింగాల వాగు మూలమలుపు శుక్రవారం చోటు చేసుకుంది. అందుకు సంబంధించిన వివరాలు స్ధానికుల కథనం మేరకు ఇలా ఉన్నాయి. వేగంగా వస్తున్న బొలెరో వాహనం ద్విచక్ర వాహనంను ఢీకొట్టడంతోగోవింద్రాల బంజర గ్రామానికి చెందిన ఉప్పరి ఎల్లయ్య, ఎస్‌కె అమీర్ లకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని వైద్య చికిత్స నిమిత్తం ఖమ్మం ఆస్పత్రికి తరలించారు

## ఇన్‌స్ట్రాగ్రాం నిందితుడు అరెస్ట్

### - 14 రోజులు రిమాండ్- వార్తకు స్పందన

***తల్లాడ, మే 25, ప్రభాతవార్త***

మహిళను ఇన్‌స్ట్రాగ్రాం ద్వారా పరిచయం చేసుకుని మోసం చేసిన సంఘటనలో నిందితుడిని పోలీస్‌లు అరెస్టు చేసి శనివారం సాయంత్రం ఖమ్మం రిమాండ్‌కు తరలించారు. వివరాల్లోకి వెళితే.. తల్లాడలోని ఎన్‌టీఆర్ నగర్‌కు చెందిన ఓ మహిళ ఇన్‌స్ట్రాగ్రాం ద్వారా జనగాం జిల్లా, బచ్చన్నపేటకు చెందిన రామకృష్ణతో పరిచయమై ఇద్దరు డబ్బులు ఇచ్చి పుచ్చుకునే వరకు వచ్చారు. రామకృష్ణ అత్యాశతో మహిళను మోసం చేయడం కోసం డబ్బులు అడిగినంత ఇవ్వకపోతే నీ ఫొటోలు మార్ఫింగ్ చేసి, ఇన్‌స్ట్రాగ్రాంలో పోస్ట్ చేస్తానని చెప్పడంతో మహిళ భయపడి స్టేషన్‌ను ఆశ్రయించింది. శనివారం వార్త దిన పత్రికలో మూడు రోజుల నుండి పోలీస్‌ల అదుపులో ఇన్‌స్ట్రాగ్రాం నిందితుడు అని వార్త ప్రచురణ కాగా స్పందించిన వైరా సీఐ గత్యంతరం లేని పరిస్థితిలో బాలకృష్ణను అరెస్టు చేసి ఖమ్మం రిమాండ్‌కు తరలించగా మేజిస్ట్రేట్ 14 రోజులు రిమాండ్‌కు తరలించారు.

## అనారోగ్యంతో ఇరువురు మృతి

***గుండాల, మే 25 ప్రభాతవార్త :***

మండలంలో ఇరువురు అనారోగ్యంతో శనివారం మృతిచెందారు. ముత్తాపురం గ్రామానికి చెందిన పూనెం పాపయ్య (57) అనారోగ్యంతో మృతి చెందాడు. మామకన్ను గ్రామానికి చెందిన గొగ్గెల సత్యం (35) గుండెపోటుతో మృతి చెందాడు. ఉదయం తన కాళ్ళకృత్యాలు తీర్చుకొని కుర్చీలో సేదతీరుతూ ఉండటంతో ఒక్కసారిగా కుర్చీలోంచి క్రింద పడటంతో కుటుంబ సభ్యులు గమనించి తనను ఆస్పత్రికి తరలిస్తామని లేపడంతో అప్పటికే మృతి చెందాడు. దీంతో ఇరువురి కుటుంబాల్లో విషాదచాయలు అలుముకున్నాయి.

# రోడ్డు కష్టాలు ఇంకెన్నాళ్లు

మొదటి పేజి తరువాయి :



లేకపోవడం గుత్తేదారుకి కోమ్ముకాస్తు పనులు పరుగులు పెట్టించాల్సి న అధికారులు తమకు ఏం పట్టనట్లు వ్యవరించడం ఇక్కడ స్దానిక ప్రజల్లో తీవ్రఅసహనం వ్యక్తం అవుతుంది. వర్షకాలం రాక ముందే పనులు చక్కబెట్టాలా చూడాల్సి ఉండగా అనువైన సమయంలో పనుల్లో జాప్యం చేసి పనులు పూర్తి చేయకుండా ఇక్కడ రహదారిపై రాకపోకలు సాగించే ప్రజల ఊసురు తీసు కుంటున్నారు.

**రహదారి పనుల్లో జాప్యం:**

అన్ని ఉన్నా అల్లుడి నోట్లో శని అన్నట్లు నిధులు ఉన్న రహదారి పనుల్లో జాప్యం ఇక్కడ ప్రజానీకానికి శాపంగా మారింది అనే చెప్పాలి. రోడ్డు పనుల కోసం ప్రభుత్వం దాదాపు 32కోట్ల అంచానతో 46కిలోమిటర్ల పరిధిలో విస్తరించి ఉన్న ఈరహదారికి టెండర్లు నిర్వహించింది. వరంగల్‌కి చెందిన ఒక సంస్ధ పనులు దక్కించుకోగా పనులు త్వరతగతిగా పూర్తిచేయాల్సి న ఆ సంస్ధ నిర్లక్ష్యం, అధికారుల ఊదశీనత పనులు ముందుకి కదలడంలేదు. పనులు పూర్తి చేసిన జగన్నాధపురం వైజంక్షన్ వద్ద నాణ్యతలోపంతో అది చిద్రంమై మూడునాళ్ళ ముచ్చటే అయింది అలాగే మండల పరిధిలోని కుక్కతోగు వాగు, వీరభద్రవరం, మొర్రవానిగూడెం, యాకన్నగూడెం సమీపంలో కోంతమేర సిమెంట్ రహదారి నిర్మించాల్సి ఉండగా ఇంకా వాటి పనులే మొదలుకాలేదు. ఈమద్యకాలంలో రహదారికి సైడ్‌బర్మ్ కోసం గుత్తేదారు రహదారికి ఇరువైపుల మట్టినిపరచి ఎత్తు పెంచడంతో ఇటివల కురు స్తున్న వర్షాలతో రహదారిపై వర్షపు నీరు వెళ్ళె మార్గంలేక చాల ప్రాంతాల్లో మోకాళ్ళ లోతు నీరు నిలవడంతో వహనదారులు ఇక్కట్లు ఎదుర్కోంటున్నారు.

**వాహనదారుల అవస్దలు:**

రోడ్డు పనుల్లో జాప్యంతో వాహనదారులు, రోడ్డు పక్కన నివాస గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు రోడ్లను తవ్వీ చాలకాలం అలాగే ఉంచడం వలన నిత్యం ప్రమాదాలు పరిపాటిగా మారింది, సైడ్‌బర్మ్‌ల కోసం





నింపిన మట్టి, కంకర దూళితోపాటు రహదారి తవ్వీపోసిన మోరంతో వలన వాహనాలు వచ్చే సమయంలో లేగిచే దుమ్ముతో వెనకవచ్చే వాహనదారుల కళ్ళలో పడి ఇబ్బందులు పడవలిసి వస్తుంది రహదారి పనుల్లో జాప్యం లేకుండా వేగంగా చేస్తే కోంతమేర అవస్దలు తప్పుతాయి అని వాహదారులు చెబుతున్నారు.

**కలెక్టర్ చోరవ చూపిస్తే మేలు:**

ఏజెన్సీలో జరుగుతున్న రహదారి మరమత్తు పనులపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక చోరవ తీసుకోని పనుల ప్రగతిపై నివేదికలు తీసుకుంటూ ఇప్పటికే ఇక్కడ పనులు ముందుకు కదలకపోవడం దృష్టిలో ఉంచుకోని వర్షాలు అధికం కాక ముందే పనులు పూర్తి అయ్యేల చూడాలని స్దానికులు కోరు కుంటున్నారు. ఇప్పటికే జిల్లా రోడ్ల భవనాలశాఖ అనువైన సమయంలో నిర్లక్ష్యం చేయడం అదునుదాటాక అవస్దలు పడే విధంగా వ్యవరించడం పరి పాటిగా మారిన విషయాన్ని కలెక్టర్ గుర్తించి పనుల పురోగతిపై దృష్టి సారించ డంతో అయిన పనులు పూర్తి అవుతాయి అనే ఆశతో ఇక్కడ స్దానికులు ఉన్నారు. కలెక్టర్ పూర్తిస్దాయిలో దృష్టిసారించకపోతే పనుల్లో పూరోగతి ఇలానే కోనసాగితే వచ్చేది వానకాలం కావడంతోపాటు జాతీయ రహదారి నుండి భద్రాచలం వైపు వెళ్ళె ప్రధానమార్గం కావడంతో వాహనదారులు తీవ్రఅవస్దలు ఎదుర్కోనే అస్కారం ఉంది.



# వ్యాదులు దరిచేరకుండా జాగ్రత్త వహించాలి

### -జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి కళావతిబాయి

*మహబూబాబాద్, మే25, ప్రభాతవార్త*

వర్షాకాల సీజన్ ప్రారంభమవుతున్నందున సీజనల్ వ్యాదులు ధరిచేరకుండా ప్రజలు ప్రత్యేక జాగ్రత్తలుపాటించాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి కళావతిబాయి అన్నారు. శనివారం శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ వాతావరణంలో వచ్చే మార్పుల వలన వివిధ రకాల వ్యాదులు సంక్రమించే అవకాశం వైద్యసిబ్బంది ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సిబ్బంది ప్రతిరోజు క్షేత్రస్థాయిలో వారికి కేటాయించిన గ్రామాల్లో పర్యటించి మురికి నీటి ద్వారా, దోమల ద్వారా వ్యాపించే రోగాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా, ఫైలేరియా, మెదడువాపు వ్యాదులు ప్రభలకుండా ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలు తీసుకోవాలన్నారు. నిరంతరం గృహ సందర్శన చేసి ఆరోగ్య సమస్యలు తెలుసుకొని తగిన విధంగా మాత్రలు అందజేయాలన్నారు. ఎనాఫిలిస్, క్యూలెక్స్ దోమలు ఎక్కువ నిల్వ ఉన్న నీటిలో చేరి వ్యాదులు రావడానికి కారణమవుతాయని ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా చైతన్యం కల్పించాలన్నారు.



వారానికి ఒకరోజు డ్రైడే నిర్వహించాలన్నారు. క్లోరినేషన్ చేసిన నీటిని లేదా కాచి చల్లార్చి వడపోసిన నీటినే త్రాగాలని సూచించారు. ఈ సమావేశంలో డిప్యూటి డిఎంహెచ్‌వో అంబరీష, డాక్టర్ మురళీధర్, పిఓ ఎన్‌సిడి డాక్టర్ నాగేశ్వర్‌రావు, డాక్టర్ సుధీర్‌రెడ్డి, డిప్యూటి మాస్‌మీడియా ఆఫిసర్ ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్‌లు మహేందర్, పురుషోత్తం, కెవి రాజు, సబ్ యూనిట్ ఆఫిసర్‌లు గోపిచంద్, శ్రీనివాస్, హెచ్ఈవో రామకృష్ణ, ఎన్‌హెచ్ఎం డిపిఓ రుక్ముద్దిన్, సూపర్‌వైజర్‌లు, హెల్త్ అసిస్టెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలి

### -జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్

*ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:*

ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లాలో వేగవంతగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. హనుమకొండ జిల్లా శాయంపేట మండలం ప్రగతిసింగారం, వసంతపూర్ గ్రామాల్లో ఓరుగల్లు డిస్ట్రిక్ కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వహిస్తుండగా శనివారం జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఇప్పటి వరకు వచ్చిన ధాన్యం తూకం వేసిన ధాన్యం తరళింపు తదితర వివరాలతో పాటు తేమశాతం ఎంత తీరుస్తున్నారనే వివరాలను నిర్వహకులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఇంకా ఎంత ధాన్యాన్ని తూకాలు వేయాల్సి ఉందని కలెక్టరన అడిగారు. అనంతరం కలెక్టర్ సిక్తాపట్నాయక్ మాట్లాడుతూ ఈ నెలాఖరు నాటికి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అందుబాటులో టార్పాలిన్ కవర్లు ఉండాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని సంబంధిత మిల్లులకు వెంటనే తరళించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల పున:ప్రారంభం సమీపిస్తున్న నేపథ్యంలో స్కూల్ యూనిఫాంలను సకాలంలో అందించాలన్నారు.



## సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

*గార్ల, మే25, ప్రభాతవార్త*



సీజనల్ వ్యాదుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిప్యూటి డియంహెచ్‌వో అంబరీష అన్నారు. శనివారం మండలంలోని ముల్కనూరు పిహెచ్‌పి పరిధిలోని గుంపెల్లగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. వ్యాక్సినేషన్ వేసుకున్న పిల్లలను పరిశీలించినట్లు తెలిపారు. అనంతరం ముల్కనూరు పిహెచ్‌సిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల కంటే ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే మెరుగైన వైద్యం అందుతుందని అనుభవం గల వైద్యులు అందుబాటులో ఉన్నారన్నారు. సిజెరియన్ ఆపరేషన్‌లను తగ్గించుటకై కృషిచేయా లన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందే మెరుగైన వైద్యంపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. వైద్య సిబ్బంది ప్రజలకు నిరంతరం అందు బాటులో ఉండాలని సూచించారు. ప్రసవాలు ప్రభుత్వ ఆసు పత్రుల్లోనే జరిగేలా ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు ప్రత్యక చొరవ చూపా లన్నారు. అనుమానం ఉన్న వ్యక్తులకు వైద్య పరీక్షలు చేసి చికిత్స అందించా లన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రాజ్‌కుమార్ జాదవ్, డాక్టర్ ప్రిత్వి, సబ్‌యూనిట్ ఆఫిసర్ శ్రీనివాస్, సక్కుబాయి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మానవ అక్రమ రవాణా నిర్మూలనపై అవగాహన

*బయ్యారం, మే25, ప్రభాతవార్త*



మండలకేంద్రంలోని ఉపాధిహామి పనులు చేసే మహిళలు, పురుషులతో ఎఫ్ఎమ్ఎమ్ సర్వీసెస్ సొసైటి ఆధ్వర్యంలో ఫీల్డ్ కోఆర్డినేటర్ చల్ల సమర ఆధ్వర్యంలో మానవ అక్రమ రవానా నిర్మూలనపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఫీల్డ్ కోఆర్డినేటర్ మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో గ్రామాల్లో పాతకాలపు మూఢనమ్మకాలను వదిలి ప్రతి విషయాన్ని శాస్త్రీయ కోణంలో ఆలోచించి ఉన్నతమైన జీవనాన్ని కొనసాగించాలన్నారు. బాల్య వివాహాలు చేయడం చట్టరిత్య నేరమని బాల్య వివాహాల వలన అనేక సమస్యలు తలెత్తుతాయని అన్నారు. అదేవిధంగా మానవ అక్రమ రవాణా నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషిచేయలన్నారు. ఎవరైనా అక్రమ రవాణాకు పాల్పడితే వెంటనే 100, 1098 నెంబర్లకు సమాచారం అందించాలన్నారు.

## ధాన్యం కాంటాలు వేగవంతం చేయాలి

### -జాయింట్ కలెక్టర్ సంధ్యారాణి

*చెన్నారావుపేట, మే 25, ప్రభాతవార్త*

కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం కాంటాలు వేగవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో చెన్నారావుపేట, ముగ్ధంపురం గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అధికారులు శనివారం ఆకస్మికంగా సందర్శించారు. కాంటాల కొనుగోలు ఎలా చేస్తున్నారు ఎలాంటి నిబంధనలు పాటిస్తున్నారు అనే నిబంధనలను అందుకు సంబంధించిన వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అకాల వర్షాలు పడుతున్నందున ధాన్యాం కొనుగోలు జాప్యం చేయకూడదన్నారు. కొనుగోలు కేంద్రాలకు తీసుకొస్తే రైతులకు నిర్వాహకులు సహకరించాలన్నారు. తేమ మొలకెత్తిన ధాన్యం సైతం కొనుగోలు చేయాలన్నారు. మధ్యదళారీ వ్యవస్థను అరికట్టేందుకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తుందన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు కొనుగోలు కేంద్రాలను నడుచుకోవాలన్నారు. రైతులకు కావాల్సిన గన్ని సంచులు అందుబాటులో ఉంచాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపివో సంజీవరెడ్డి, డీసీఎస్‌వో శివప్రసాద్‌రెడ్డి, డ్రిస్టిక్ మేనేజర్ సంధ్యారాణి, ఏఎస్‌వో హుస్సేన్, సీఎస్‌వో రత్నం, ఏఇవో స్మిత, సొసైటి సీఈవో రవి తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయండి

## : జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

### - అభివృద్ధి పనుల ప్రగతి పై అధికారులతో సమీక్ష

*వరంగల్ కలెక్టరేట్, మే 25, ప్రభాతవార్త :*

అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధి పనులను పాఠశాలలు ప్రారంభం కాకముందే పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, డిఆర్డిఓ కౌసల్యదేవిలతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించి నాణ్యతతో అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి





చేయుటకు పలు ఇంజనీరింగ్ అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లా వ్యాప్తంగా ఆదర్శ పాఠశాలల కమిటీలచే గుర్తించిన 459 ప్రభుత్వ పాఠశాలలలో అభివృద్ధి పనులు చేపట్టగా ఇప్పటికే 131 పాఠశాలలో అభివృద్ధ సుందరీకరణ పనులు పూర్తయ్యారని, మిగతా పాఠశాలల్లో కొనసాగుతున్న పనులు వివిధ పురోగ దశలో ఉన్నాయని, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు సంజయ్ కుమార్, రవి కిరణ్, సారంగం, రంగారావు, పంచాయతీ రాజ్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

### - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

ఈనెల 27న నిర్వహించే వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల శాసనమండలి ఉప ఎన్నికల పోలింగ్ ప్రక్రియను పకడ్బందీగా, అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అన్నారు. శనివారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల



ఉప ఎన్నికల పోలింగ్ నిర్వహణపై నోడల్ అధికారులు, పీఓలు, ఏపీఓలు, ఓపీఓలు, రూట్ అధికారులు, సెక్టార్ అధికారులకు రెండోవిడత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 27న నిర్వహించే వరంగల్-ఖమ్మం-నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల్లో 52మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు తెలిపారు. జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్ల వ్యాప్తంగా 23,419మంది పట్టభద్రులు ఓటుహక్కు వినియోగించుకోనున్నారని, ఇందుకోసం 27పోలింగ్‌కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ పట్టభద్రుల ఉప ఎన్నికల పోలింగ్‌ప్రక్రియను సక్రమంగా నిర్వహించుటలో పీఓలో, ఏపీఓలు, ఓపీఓల పాత్ర ఎంతోకీలకమని పేర్కొన్నారు. పట్టభద్రుల ఉప ఎన్నికల్లో 34మంది పీఓలు, 34మంది ఓపీఓలు, 74మంది ఓపీఓలు, 32మంది మైక్రో అబ్జర్వర్లకు విధులు కేటాయించామన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పీఓలు, ఏపీఓలు, ఓపీఓలు సమన్వయంతో పనిచేయాలని, ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా పట్టభద్రుల ఉప ఎన్నికల్లో అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బ్యాలెట్ జారీ తదుపరి కౌంటర్‌ఫైల్‌పై ఓటరు సంతకం తీసుకోవాలన్నారు. పురుష, మహిళా ఓటర్ల సంఖ్యను నమోదు చేయాలని ఆయన పేర్కొన్నారు. బ్యాలెట్ పేపర్‌ను ఓటరుకు ఇచ్చేటప్పుడు క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. అలాగే ఓటర్లు ఓటుహక్కు వినియోగంలో పోలింగ్ సిబ్బంది ఇచ్చిన వాయిలెట్ కలర్ స్కెచ్‌పెన్‌తో పోటీలో



ఉన్న అభ్యర్థులకు ఎదురుగా క్రమసంఖ్యలు వేయాలని తెలిపారు. ఓటరు ఓటువేసే వ్యక్తిపేరు పక్కన 1 నుంచి నంబర్లు వేయాలని, నంబర్లు వేయకపోతే ఓటు చెల్లిబాటు కాదని తెలిపారు. పీఓ ఇచ్చిన వాయిలెట్ పెన్ కాకుండా ఇతర రంగుల పెన్నులు వాడితే బ్యాలెట్ చెల్లుబాటు కాదని ఆయన స్పష్టం చేశారు. ప్రతీ బ్యాలెట్ పేపర్‌పై పోలింగ్ అధికారి సంతకం చేయాలని తెలిపారు. ప్రతీ పోలింగ్ కేంద్రంలో పీఓతుపాటు ఏపీఓ, ఓపీఓ ఉంటారని తెలిపారు. ఈనెల 27వ తేదీ ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ జరగనుందని, పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో పోలింగ్ బాక్స్‌లను ఓపెన్‌చేసి చూపాలని తెలిపారు. పోలింగ్ బాక్సులకు పకడ్బందీగా సీల్ వేయాలన్నారు. వెబ్‌కాస్టింగ్ ద్వారా ప్రతీ పోలింగ్ కేంద్రాన్ని పర్యవేక్షిస్తామని వివరించారు. టెండర్, ఛాలెంజ్ ఓట్లు వేస్తే ప్రత్యేక ఎన్వలప్‌లో పీఓ భద్రపరచాలని, ఆ ఓట్ల వివరాలను పీఓ డైరీలో నమోదు చేయాలన్నారు. ఫార్మ్-16, పేపర్ సీల్ అకౌంట్‌లను అత్యంత జాగ్రత్తగా నమోదు చేయాలని సూచించారు. ఓటరుకు ఎడమ చేతి మధ్య వేలుకు ఇండిబుల్ ఇంకుపెట్టాలన్నారు. పట్టభద్రుల ఉప ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునే ఓటర్లు పోలింగ్ కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, మంచినీరు తీసుకెళ్లేందుకు అనుమతి లేదని తెలిపారు. సమీకృత కలెక్టర్ కార్యాలయంలోనే పోలింగ్ మెటీరియల్ పంపిణీ, రిసెప్షన్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లుతెలిపారు. ఈనెల 26వ తేదీన మెటీరియల్ ఇవ్వడం జరుగుతుందని, అదేరోజు పోలింగ్ కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలన్నారు. వయోవృద్ధులు, దివ్యాంగుల సహాయార్థం పోలింగ్ కేంద్రాల్లో వీల్‌చైర్లు, తాగునీరు, తదితర మౌళిక సదుపాయాలను అందుబాటులో ఉంచాలని ఆయన పేర్కొన్నారు. అంతకుముందు పోలింగ్ నిర్వహణ, బ్యాలెట్ బాక్సుల సీలింగ్ విధానంపై ఎన్నికల అధికారులందరికి పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఆర్డీవోలు కొమురయ్య, వెంకన్న, నోడల్ అధికారులు, సెక్టార్ అధికారులు, రూట్ అధికారులు, పీఓలు, ఏపీఓలు, ఓపీఓలు, ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## వరంగల్ వార్త

# తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

*పోచమ్మ మైదాన్, మే 25, ప్రభాతవార్త*



ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేనం ప్రవీణ్ కుమార్, 28వ డివిజన్ అధ్యక్షులు సంపత్ కుమార్ ఆధ్వర్యంలో కొండా దంపతుల నాయకత్వంలో శనివారం ప్రచారం నిర్వహించారు. ప్రతి పట్ట భద్రులు తీన్మార్ మల్లన్నకు బ్యాలెట్‌లోని రెండో నెంబర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహిస్తూ పట్ట భద్రులను కోరుతున్నామని అన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో కొండా దంపతుల నాయకత్వంలో భారీ మెజార్టీ వస్తుందని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 28వ డివిజన్ పట్టభద్రులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ నగర్‌లో అంగరంగ వైభవంగా హనుమాన్ శోభయాత్ర

*వరంగల్ కలెక్టరేట్, మే 25, ప్రభాతవార్త :*



ఏనుమాముల 14వ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్‌లో హనుమాన్ మాలాధారణ స్వాముల ఆధ్వర్యంలో శనివారం పెద్ద ఎత్తున కాలనీ హనుమాన్ శోభయాత్ర నిర్వహించడం జరిగింది. ఈ శోభయాత్రకి కాలనీలోని మహిళలు ప్రతి ఇంటి నుండి మంగళహారతిలో హనుమాన్ స్వామి వారికి స్వాగతం పలికారు. అనంతరం హనుమాన్ స్వామి వారికి పంచామృతాలతో అభిషేకాలు చేసి కొబ్బరికాయలు కొట్టి స్వామివారిని దర్శించుకున్నారు. ఈశోభ యాత్రలో జై శ్రీరామ్ అంటూ కాలనీవాసులు రామనామ స్మరణ చేస్తూ అంగరంగ వైభవంగా జరుపుతున్నారు. కాలనీలో ఒక పండగ వాతావరణం నెలకొంది. ఈశోభయాత్రలో గరు స్వాములు చల్వారి యాదగిరి, గడ్డల ఉపేందర్, అబ్బరబోయిన కుమారస్వామి కొమ్ము రంజిత్, గాజ నాగరాజు, గంగ్ర శ్రీనివాస్, మాలోతు వీరన్న, పల్లెపాటి రమేష్ రెడ్డి మరియు కన్య స్వాములు మరియు గ్రామ ప్రజలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ చట్టం అమలుచేయాలి

*జనగామ టౌన్, మే 25 ప్రభాతవార్త :*

ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ చట్టం అమలుచేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. స్థానిక ఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫీజునియంత్రణ చట్టం- ఆవశ్యకత అనే అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసగాని సుమ అధ్యక్షత వహించగా జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దాదాపుగా 11వేల ప్రైవేటు పాఠశాలలు ఉన్నాయని, ఫీజు నియంత్రణ చట్టం అమలుపర్చడంలో గత ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. మంత్రుల సబ్‌కమిటీ వేసి నిర్ణయం తీసుకోవాలని అనుకున్నా చేయలేదని, రాష్ట్రంలో ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్ 19(1) ప్రకారం విద్యను ఉచితంగా అందించాలి కానీ ప్రైవేటు విద్యాసంస్థల నిర్వహణ ఉపాధ్యాయుల జీతాలు ఉంటాయి కాబట్టే ఆయా సంస్థలు ఫీజులను ప్రతీ సంవత్సరం సమగ్రంగా అకౌంట్ పరిశీలన చేసి సరైన కారణాలు ఉంటేనే 15శాతం మించకుండా పెంచుకునేలా చట్టం చేయాలని, ఫీజులను ప్రతీ సంవత్సరం తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యం విద్యావేత్తలు జిల్లా కలెక్టర్ జిల్లా కమిటీ సభ్యుల మధ్య డిస్ట్రిక్ట్ ఫీ రెగ్యులేషన్ కమిటీ నియమించాలని అన్నారు. ప్రస్తుతం పాఠశాలలు దుకాణాలుగా మారుతున్నాయని అన్నారు. దుకాణాల్లో అమ్మిన విధంగా టై, బెల్ట్, పాఠ్యపుస్తకాలు అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే జిల్లా విద్యాశాఖ అధికారులు ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేసి దోపిడీని అరికట్టాలని అన్నారు. ఒకే పేరుతో రాష్ట్రంలో అంతటా తప్పుడు ప్రకటనలు ఇస్తు తల్లిదండ్రులను మోసంచేస్తూ ఇంటర్నేషనల్, సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ లాంటి పేర్లుపెట్టి ఫీజులు దండుకుంటున్న విద్యాసంస్థలను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ప్రతీ పాఠశాలలో పేద విద్యార్థులకు 25శాతం ఉచిత విద్య అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పీ లిస్ట్ నోటీస్ బోర్డులో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతీ పాఠశాలలో ఫైర్ సేఫ్టీ, సానిటైజేషన్ తప్పకుండా ఉండాలని లేకుంటే ఆందోళనలు నిర్వహిస్తామని ఈసందర్భంగా హెచ్చరించారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి రమేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ యూనస్, టీజీవీపీ నాయకులు అజయ్, ఎస్ఎఫ్ఐ నాయకులు విప్లవ్, శ్రీకాంత్, బొట్ల శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.



## కొనసాగుతున్న ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు



**పరీక్షలకు 47మంది విద్యార్థుల గైర్హాజరు**

**డీఐఈవో ఆంజనేయరాజు**

**జనగామ టౌన్, మే 25 ప్రభాతవార్త :** ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయసంవత్సరం అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు రెండవరోజైన శనివారం ప్రశాంతంగా జరిగాయని, పరీక్షలకు మొత్తం 47మంది విద్యార్థిని విద్యార్థులు గైర్హాజరైనట్లు డీఐఈవో ఆంజనేయరాజు తెలిపారు. ఈసందర్భంగా డీఐఈవో మాట్లాడుతూ శుక్రవారం నుంచి ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు ప్రారంభం కాగా, శనివారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు జరిగిన ఇంటర్ ప్రథమ సంవత్సరం జనరల్ విద్యార్థులు మొత్తం 278మంది హాజరు కావాల్సి ఉండగా 25మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 253మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు. అలాగే ఒకేషనల్ పరీక్షలకు హాజరు కావాల్సిన మొత్తం విద్యార్థులు 116మంది పరీక్షలు రాయాల్సి ఉండగా 14మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 102మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు. అదేవిధంగా మధ్యాహ్నం 2.30గంటల నుంచి సాయంత్రం 5.30గంటల వరకు జరిగిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం జనరల్ విద్యార్థులు మొత్తం 105మంది విద్యార్థులకు గాను 8మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరు కాగా 97మంది హాజరయ్యారు. అలాగే ఒకేషనల్ పరీక్షలకు మొత్తం విద్యార్థులు 37మంది పరీక్షలు రాయాల్సి ఉండగా 37మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. శనివారం ఉదయం జరిగిన ప్రథమ సంవత్సరం జనరల్, ఒకేషనల్ పరీక్షలకు విద్యార్థుల సంఖ్య 394మంది విద్యార్థులకు గాను 39మంది విద్యార్థులు గైర్హాజరు కాగా, 355మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. అదేవిధంగా మధ్యాహ్నం ద్వితీయ సంవత్సరం జనరల్, ఒకేషనల్ పరీక్షలకు విద్యార్థుల సంఖ్య 142మంది విద్యార్థులకు గాను 8మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 134మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు డీఐఈఓ తెలియచేశారు. పరీక్షలకు ముందుగా జిల్లాలోని జనగామ పోలీస్‌స్టేషన్‌లో చీఫ్ సూపరింటెండెంట్స్, డిపార్ట్మెంటల్ అధికారులకు డీఐఈవో కె.ఆంజనేయరాజు తగుసూచనలు, సలహాలు అందచేశారు.

# జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## చెరువులో అక్రమంగా తుమ్మచెట్ల నరికివేత



**తరిగొప్పుల, మే 25 ప్రభాతవార్త :** తరిగొప్పుల మండలకేంద్రంలోని స్థానిక గొల్లకుంట చెరువులో గుర్తుతెలియని వ్యక్తులు ఇష్టానుసారంగా తుమ్మచెట్లను నరికివేశారు. ఈసందర్భంగా గ్రామస్తులు ఫారెస్ట్ అధికారులకు ఈవిషయమై సమాచారం అందించగా శనివారం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కొండల్‌రెడ్డి ఆదేశానుసారం బీట్ ఆఫీసర్ రమేష్ చెరువులో చెట్లు నరికిన స్థలాన్ని సందర్శించి విచారణ చేపట్టారు. ఎటువంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ భూమిలో అక్రమంగా చెట్లు నరికిన వారిపై చట్టప్రకారం కఠినచర్యలు తీసుకుంటామని ఈసందర్భంగా ఫారెస్ట్ అధికారులు హెచ్చరించారు.

## గోపరాజుపల్లిలో పోలీసు కళాజాత



**జనగామ టౌన్, మే 25 ప్రభాతవార్త :** యువత గుట్కా, గంజాయి డ్రగ్స్ వలన వారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సీఐ ఎల్. రఘుపతిరెడ్డి సూచించారు. జనగామ మండలం గోపిరాజుపల్లి గ్రామంలో వరంగల్ నగర పోలీస్ కమిషనర్ అంబర్‌కిషోర్ ఝా ఆదేశాల మేరకు జాగృతి పోలీసు కళాబృందం శనివారం రాత్రి యువతీ, యువకులు, గ్రామస్తులకు చదువు, రోడ్డుప్రమాదాలు, డయల్100, బాల్య వివాహాలు, బాలకార్మికులు, సీసీకెమెరాలు, గుట్కా,గంజాయి, డ్రగ్స్, 1930 సైబర్ టోల్‌నంబర్ తదితర విషయాలపై పాటలు, నాటిక ద్వారా అవగాహన కల్పించారు. ఈసందర్భంగా సీఐ ఎల్.రఘుపతిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ యువత చదువుపట్ల మక్కువ చూపించి అభివృద్ధికి బాటలు వేయాలని, గుట్కా, గంజాయి, డ్రగ్స్ వల్ల వారి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. వృద్ధులైన తల్లిదండ్రులను మంచిగా చూసుకోవాలని సూచించారు. అలాగే గ్రామంలో సీసీకెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా గ్రామంలో గుర్తుతెలియని వారిపట్ల జాగ్రత్తగా ఉండవచ్చని దొంగతనాలను అరికట్టవచ్చని గ్రామస్తులకు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ సృజన్, పోలీస్ కానిస్టేబుల్, కళాబృందం ఇన్‌చార్జి ఉమెన్ ఏఎస్ఐ నాగమణి, సభ్యులు హెడ్ కానిస్టేబుల్ విలియమ్, వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్ రత్నయ్య, హోంగార్డులు శ్రీనివాస్, విక్రమ్‌రాజు, చిరంజీవితోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నకు జనగామ జిల్లా మున్నూరుకాపు మద్దతు



**జనగామ టౌన్, మే 25 ప్రభాతవార్త :** ప్రశ్నించే గొంతు ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు జనగామ జిల్లా మున్నూరుకాపు గ్రాడ్యుయేట్ ఓటర్లు మద్దతు తెలుపుతున్నారని జనగామ జిల్లా మున్నూరుకాపు సంఘం తెలిపారు. శనివారం మున్నూరుకాపు సంఘం నాయకులు జిల్లాకేంద్రంలోని వారి నివాసంలో నిర్వహించిన సమావేశంలో జనగామ జిల్లా మాజీ అధ్యక్షులు తోట సత్యం, పట్టణ అధ్యక్షులు నల్లగొండ మహేందర్ పాల్గొని మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుక, బడుగు బలహీన వర్గాల ముద్దుబిడ్డ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు జనగామ జిల్లా మున్నూరుకాపు గ్రాడ్యుయేట్ ఓటర్లు మద్దతు తెలుపుతున్నట్లు నిర్ణయించినట్లు సమావేశం ద్వారా తెలియచేయడం జరిగిందన్నారు. సమావేశంలో కందుల చంద్రమౌళి, రాయిని రవీందర్, బృంగిభాస్కర్,శ్రవణ్‌బాబు, నాయిని సంతోష్, తోటకూర శ్రీను, ఆకుల రమేష్, ఆకుల లక్ష్మయ్య, కదారి వెంకన్న,ఎం.ఉపేందర్, గాదె ప్రకాష్, మోహన్ పాల్గొన్నారు.

## నమ్మిన సిద్ధాంతంకోసం పనిచేస్తున్న వ్యక్తి ప్రేమేందర్‌రెడ్డి



**పాలకుర్తి, మే 25 ప్రభాతవార్త :** బీజేపీ పార్టీలో అనేక బాధ్యతలు నిర్వర్తించి నమ్మిన సిద్ధాంతంకోసం పనిచేస్తున్న వ్యక్తి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి అని, అతడి గెలుపుకోసం పాలకుర్తి మండలకేంద్రంతోపాటు బమ్మెర, రాఘవాపురం, గూడూరు, తిరుమలగిరి, ఈరవెన్ను శాతాపురం గ్రామాలలో విస్తృత ప్రచారంను బీజేపీ నాయకులు నిర్వహించినట్లు జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు వరకు బీజేపీ పార్టీలో అనేక బాధ్యతలు నిర్వర్తించి నమ్మిన సిద్ధాంతంకోసం పనిచేస్తున్న వ్యక్తి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి అని, వారికి మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు కమ్మగాని శ్రీకాంత్, మండల ప్రధాన కార్యదర్శి మారం రవికుమార్, నిరంజన్‌రెడ్డి, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్‌రామారావు, పట్టణ అధ్యక్షులు పబ్బ సంతోష్, యువమోర్చ నాయకులు పూజారి మహేష్, సురేష్, బచ్చు శ్రీనివాస్, పాక్స్ డైరెక్టర్లు ఈర్లరాజు, పులి శ్రవణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నను గెలిపించండి

**కామేపల్లి, ప్రభాతవార్త:** నిరంతరం నిరుద్యోగుల కోసం అహర్నిశలు శ్రమించే కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఇల్లెందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు బానోత్ సుజాత మంగీలాల్ అన్నారు.శుక్రవారం కామేపల్లిలో రాంరెడ్డి వెంకటరెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు.బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు పట్టభద్రులకు తీరని ద్రోహం చేశాయని, గడిచిన పదేళ్ల కాలంలో బీజేపీ, బీఆర్ఎస్ పాలనలో ఒరిగిందేమీ లేదని విమర్శించారు.ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలను ఇస్తామని చెప్పిన బీజేపీ, నిరుద్యోగులను మోసం చేసిన బీఆర్ఎస్ పార్టీలకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు.నిరుద్యోగుల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరిస్తుందని, కాంగ్రెస్ పార్టీతోనే నిరుద్యోగుల సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు.ఈ సమావేశంలో మండలాధ్యక్షుడు గింజల నరసింహారెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ,సొసైటీ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు,ఎంపిటిసిలు నల్లమోతు లక్ష్మయ్య,రాంరెడ్డి జగన్నాథరెడ్డి, మండల ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి,మాజీ ఎంపిటిసి దొడ్డిగర్ల సుందరం, దేవెండ్ల నాగేశ్వరరావు, రెడబోతు సత్తిరెడ్డి,మాజీ ఉపసర్పంచ్ రాయల లక్ష్మయ్య, అజ్మీర లక్ష్మణ్,మాజీ సర్పంచ్ అజ్మీర అర్జున్,యువజన కాంగ్రెస్ నాయకులు గండు సాగర్, మోసం యుగేందర్,గుండ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 100రోజులు పనిచేసిన 150 కుటుంబాలు

**కామేపల్లి, మే 25 ప్రభాతవార్త:** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కూలీలకు పని కల్పించడంలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో కూలీలకు పని కల్పించడంలో జాస్తిపల్లి పంచాయితీ రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచింది.ఇప్పటికే 150 కుటుంబాలు 100రోజుల పనిని పూర్తి చేశాయి.దివ్యాంగులకు సైతం పని కల్పించడంలో రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిచింది.ఇక్కడ ముమ్మరంగా చెరువులలో, చెక్‌డ్యామ్‌లలో పూడికతీత పనులు కొనసాగుతున్నాయి.

అదే విధంగా భూగర్భజలాల పెంపుదలకై పంట కాల్వలు, కందకాలు తీత పనులు కూడా కొనసాగుతున్నాయి. సుమారు 750మంది కూలీలు ఆయా పనులలో పాల్గొంటున్నారు.గత ఏడాది కంటే ఈ ఏడాది రెట్టింపు దశలో ఉపాధి పనులు చేయడం జరిగింది.కూలీలు వేసవిలో ఉపాధిని పొందుతూ.. జీవనాన్ని సాగిస్తున్నారు. ఇటీవల పీడీ సన్యాసయ్య, ఏపీడీ వెంకటపతిరాజు, డీఆర్డీఓ శిరీష, ఎంపీడీవో జి.రవీందర్, ఏపీవో అద్దంకి శ్రీరాణి, ఈసీ దామాల వెంకటేశ్వర్లు, టెక్నికల్ అసిస్టెంట్ లు డేవిడ్‌రాజ్, భాస్కర్‌లు పనులను పరిశీలించిసంతృప్తిని వ్యక్తం చేశారు. ఉపాధి చూపించి పట్ల ఫీల్డ్ అసిస్టెంట్ బత్తుల రాంబాబు, సీనియర్ మేట్ రాయల వీరన్నను అభినందించారు. ఫీల్డ్ అసిస్టెంట్ బత్తుల రాంబాబు, మేట్ రాయల వీరన్న,ల కృషి, పట్టుదల, ప్రత్యేక చొరవ ప్రశంసనీయమన్నారు.

## కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును మర్యాదపూర్వకంగా కలిసినట్లు జనగామ జిల్లా బీఆర్ఎస్ నాయకులు, ప్రముఖ వానయపారవేత్త బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్ తెలిపారు. శనివారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గంలోని ఎర్రవెల్లి ఫాంహౌస్‌లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్ కుటుంబ సభ్యులతో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా కేసీఆర్‌ను కుటుంబ సభ్యులతో కలిసి కలవడం ఆనందంగా ఉందని తెలియచేశారు.



# మహిళ ఆర్థికసాధికారతే ప్రభుత్వ ద్యేయం....!

**- మహిళా ధర్జీలకు సువర్ణ అవకాశం**

**- దర్జీలుగా ఉన్న మహిళలకు ప్రత్యేక శిక్షణ**

**- ప్రభుత్వ పాఠశాల ఏకరూప దుస్తులు కుట్టే పని అప్పగింత**

**- ఉపాధి కల్పనతో ఆనందం వ్యక్తం చేసిన మహిళ దర్జీలు**







*నల్లబెల్లి, మే 25, ప్రభాతవార్త*

మహిళలు స్వయం సహాయక సంఘాలుగా ఏర్పడి ఆర్థికంగా బలోపేతం కావడంతో పాటు ఆర్థిక సాధికారత సాధించడమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అనేక పథకాలను ఏర్పాటు చేసి ఇందులో భాగంగా(సర్ప్) గ్రామీణ పేదరిక నిర్మూలనతో పాటు (డిఆర్‌డిఏ) జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కుటీర పరిశ్రమలు, ఆయా రంగాలలో ఉన్న మహిళలను ప్రోత్సహించే విధంగా అనేక ఆర్థికపరమైన వనరులు కల్పించుకొని మహిళలు సమాజంలోని సుస్థిర స్థానం కల్పించుకొని ఆర్థికంగా ఎదగడమే లక్ష్యంగా ముందుకు సాగే ప్రయత్నంలో భాగమే మహిళా దర్జీలకు సువర్ణ అవకాశం. ప్రభుత్వం అందించే మహిళా దర్జీలకు కుట్టుమిషన్‌పై ప్రావీణ్యం ఉండి గ్రామైక్య సంఘాలలో సభ్యులైన మహిళలకు సెర్ప్ ద్వారా కుట్లు అల్లికలపై శిక్షణ ఇప్పించి ఆపై వారికి వారి పనికి అనుకూలనమైన ఆర్థిక వనరులు పెంపొందించుకునే విధంగా పనులు కల్పించింది ప్రభుత్వం. వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలోని మదర్ థెరిస్సా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో గ్రామైఖ్య సంఘాలలోని కుట్టుమిషన్‌పై కుట్టు అల్లికలపై ప్రావీణ్య ఉన్న మహిళలకు సెర్ప్ ద్వారా మరింత శిక్షణ ఇప్పించి ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యను అభ్యాసించే విద్యార్థులకు ప్రభుత్వం అందించే ఉచిత బట్టలు ఏకరూప దుస్తూలను కుట్టే కార్యక్రమాన్ని చేపట్టినట్లు అధ్యక్షురాలు ఊటుకూరి భాగ్యలక్ష్మి, ఏపీఎం సునీత పేర్కొన్నారు. మహిళా శక్తి కుట్టు కేంద్రం పేరుతో ఈ విద్యా సంవత్సరం జూన్ 12న ప్రారంభవుతుండడంతో ప్రభుత్వం పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు అందించే ఏకరూప దుస్తులు కుట్టే కార్యక్రమాన్ని ప్రారంభించి ముందుగా శిక్షణ పొందిన మహిళా దర్జీలు ఈ అవకాశాన్ని కల్పించారు. దీంతో మహిళ దర్జీలు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకుంటున్నారు. ఏకరూప దుస్తుల జతను కట్టుడంతో పాటు బటన్లు ఏర్పాటు చేయడం కటింగ్ మొత్తం కలిపి రూ.75 డిఆర్ డీఏతో పాటు సెర్ప్ ద్వారా మహిళా దర్జీలకు అందజేయబ డుతాయి. తద్వారా రోజుకు ఒక మహిళా దర్జీ ఆరు నుండి 8 ఏకరూా ప దుస్తుల జతలను కుట్టు సామార్థం పెంచు కొని రోజుకు రూ.450 నుండి రూ.600 రూపాయల వరకు సంపాదించుకుంటున్నారు. మహిళా దర్జీలు తమ సొంత కుట్టు మిషన్‌ను మండల మహిళా సమాఖ్య భవనంలోకి తీసుకొచ్చి దానిపైనే ఈ పనిని కొనసాగిస్తున్నారు. దీంతో మహిళలకు ప్రభుత్వ ఆర్థిక ప్రోత్సాహం అందించడం పట్ల మహిళా దర్జీలు ఆనందం వ్యక్తం చేశారు. ఉదయం 10 గంటలకు ఏకరూప దుస్తూలు కుట్టు కార్యక్రమాన్ని ప్రారంభించి మధ్యాహ్నం 1 గంట భోజన విరామం. అనంతరం రాత్రి 7 గంటల వరకు మహిళా దర్జీలు ఈ పనిని కొనసాగిస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ మహోన్నత కార్యక్రమంలో పాల్గొన్న మహిళా దర్జీల సేవలను గుర్తించి కుదుతున్న ఏకరూప దుస్తుల జతకు ప్రస్తుతం రూ. 75 రూపాయలు చెల్లిస్తుండగా దర్జీల శ్రమను కష్టాన్ని ఆలోచించి ఒక జతకు రూ. 100 నుండి రూ.120 వరకు సంబంధిత శాఖ ద్వారా పెంచే విధంగా ప్రభుత్వాలు చొరవ చూపాలని మహిళా దర్జీలు కోరుతున్నారు.మొత్తానికి ప్రభుత్వం మహిళలకు ఈ అవకాశం కల్పించడం మంచి పరిణామం అని మండల ప్రజలు పేర్కొంటున్నారు.

# బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

*నర్సంపేట, మే 25, ప్రభాతవార్త*

ఈ నెల 27వ తేదిన జరుగబోయే నల్గొండ ఖమ్మం వరంగల్ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు కోసం నర్సంపేట పట్టణ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, పట్టణ ఎమ్మెల్సీ ఎన్నికల ఇచార్జి గోనె ముదిరాజ్, పట్టణ యూత్ అధ్యక్షులు రాయిడి దుష్యంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో క్లస్టర్ బాధ్యులు బండి రమేష్, పదో వార్డు కౌన్సిలర్ నాగిశెట్టి ప్రసాద్, మాజీ కౌన్సిలర్ మండల శ్రీనివాస్, పట్టణ నాయకులు





బీరం నాగిరెడ్డి, 148 బూత్ కన్వీనర్ దేవోజు హేమంత్, 14వ వార్డు అధ్యక్షులు నాయిని వేణు, 24వ వార్డు అధ్యక్షులు పెరుమాండ్ల రవి, 149 బూత్ కన్వీనర్ బొల్లపల్లి కమల్, పల్నాటి సందీప్, రవీందర్, శ్రీశాంత్, తదితరులు పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో...**

వరంగల్-నల్గొండ-ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి గెలుపుకు మద్దతుగా నల్లబెల్లి మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ హయాంలో విద్యారంగానికి పెద్దపీట వేసి తెలంగాణ రాష్ట్రాన్ని ఎడ్యుకేషనల్ హబ్‌గా తీర్చిదిద్దారన్నారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాకు మెడికల్ కళాశాలను మంజూరు చేసి వైద్య విద్యార్థులకు చేయూతనందించారన్నారు. అదేవిధంగా విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించే నిరుపేదలైన ఎంతో మంది విద్యార్థులకు ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్ ద్వారా ఒక్కొక్కరికి రూ.25లక్షల వరకు ఆర్థిక సహాయాన్ని అందించారు. జాబ్ క్యాలెండర్ మెగా డీఎస్సీ, ప్రతి సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ప్రభుత్వం వచ్చిన ఆరు నెలలు కావస్తున్నా కూడా ఎలాంటి నోటిఫికేషన్ ఇవ్వకపోవడం నిరుద్యోగులను మోసం చేయడమే అన్నారు. నిరుద్యోగులను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాకేష్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు బానోతు సారంగపాణి, పిఏసిఎస్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్, ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జి ఊడుగుల ప్రవీణ్‌గౌడ్, ఎంపిటిసి క్లస్టర్ బాధ్యులు కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, మోహన్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు, ఆర్ఎస్ఎస్ కన్వీనర్ తదితరులు పాల్గొన్నారు.

**దుగ్గొండిలో....**

వరంగల్-నల్గొండ-ఖమ్మం ఎమ్మెల్సీ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎనుగుల రాకేష్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని గ్రాడ్యూయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జి డాక్టర్ రవీందర్‌రావు అన్నారు. మండల కేంద్రంలో శనివారం ప్రచారం నిర్వహించి ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ బడుగు బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి నిరుపేదలకు అండగా నిలిచారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి జిల్లాకు ప్రభుత్వ మెడికల్ కాలేజీని మంజూరి చేసి వైద్య విద్యార్థులకు బంగారు భవిష్యత్ పునాధులను వేశారన్నారు. విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించి నిరుపేదలైన ఎంతో మంది విద్యార్థులకు ఓవర్సీస్ స్కాలర్‌షిప్ ద్వారా చేయూతను అందించారన్నారు. ఎన్నికలకు



ముందు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చడంలో పాలకులు పూర్తిగా విఫలం అయ్యారన్నారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు పార్టీలో మంచి గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు సుకినె రాజేశ్వర్‌రావు, బిఆర్ఎస్ పార్టీ నర్సంపేట యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్, మోడెం విద్యాసాగర్, గుండెకారి రంగారావు, కక్కెర్ల ప్రమోద్, మేర్గు రాంబాబు, కామిశెట్టి ప్రశాంత్, గుండెకారి రవికుమార్, సుమన్, రవి, పురుషోత్తం, రాజు తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

**నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## రైతులకు అందుబాటులో జీలుగ విత్తనాలు

*చెన్నారావుపేట, మే 25, ప్రభాతవార్త*

మండల వ్యవసాయాధికారి కార్యాలయంలో రైతులకు అందుబాటులో జీలుగ విత్తనాలు లభించనున్నట్లు మండల వ్యవసాయాధికారి ఎం.శశికాంత్ ఒక ప్రకటణ ద్వారా పేర్కొన్నారు. 60 శాతం సబ్సిడీతో 3 సెంటర్లలో పీఏసిఎస్ చెన్నారావుపేట, పిఎసిఎస్ అమీనాబాద్, పిఎసిఎస్ లింగగిరిలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఒక్కొబస్తా ధర రూ.2790 ఉండగా రైతు వాటా 1116 ఉన్నదని తెలిపారు. కావాల్సిన రైతులు తమ పట్టదారు పాసుపుస్తకం, ఆధార్‌కార్డు జిరాక్స్ తీసుకొని తమ స్థానిక ఏఈవోను సంప్రదించాలని ఒక్క బస్తా జీలుగ విత్తనాలను రైతులు 2.20 ఎకరాలు చల్లుకోవచ్చని తెలిపారు.

## ఘనంగా శివఅంజనేయస్వామి నగర సంకీర్తన

*నర్సంపేట, మే 25, ప్రభాతవార్త*



నర్సంపేట పట్టణంలో శివాంజనేయస్వామి దేవాలయం ప్రాంగణంలో అంజనేయస్వామి నగర సంకీర్తన ఘనంగా నిర్వహించారు. నగరప్రధాన రహదారి గుండా అంజనేయస్వామి మాలాదారులు భక్తి పాటలతో నృత్యాలతో హనుమాన్ నగర సంకీర్తనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నగరసంకీర్తన ఏర్పాటుకు, అన్నదాతలు పాలాయి శ్రీనివాస్ రవి, నల్ల మనోహర్‌రెడ్డి, బత్తిని రాజేందర్, గిరగాని సాంబయ్య, రాజేందర్, మనం బిక్షపతి, పరశురాం మేస్త్రీ, నాడెం వీరన్న, తోట రామ్మోహన్, పిట్టల కొమ్మాలు, ద్రోణాచారి నాగెల్లి వెంకటనారాయణగౌడ్, బానోతు రూప్సింగ్, బోయిన ఏకాంబరం, మిల్లర్ లక్ష్మణ్‌బాబు, సానబోయిన రవిచంద్ర, ఎర్ర జగన్మోహన్‌రెడ్డి, వేల్పుల భాస్కర్, రాయరాకుల సారంగం, రావుల సతీష్, దస్రు, పుల్లూరు శ్రీనివాస్, మారుతి టెంట్ హౌస్, చింతగడ్డ తండా స్వాములు, అడప రాజేశ్వర్, సాంబశివుడు, సామిల్, శరత్, ఉప్పునూతుల మురళీ, ఎండి.యాకుబ్‌పాషా, వావిళ్ల వినయ్, బండి ప్రవీణ్, నూనె అశ్విన్,కళ్యాణ్ స్వీట్స్ జరిపోతుల స్వరూప, జల్లి శ్రీనివాస్, ఉప్పలయ్య, హోటల్ అంచూరి రమేష్‌బాబు, పుచ్చకాయల వెంకటరెడ్డి, వేముల కృష్ణప్రసాద్ , కొమటి రవి, భూపతి రాజేందర్, భూక్య నారాయణ, సంపత్‌కుమార్, లక్ష్మణ్, గంధం సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షున్ని కలిసిన రమేష్

*నర్సంపేట, మే 25, ప్రభాతవార్త*

నర్సంపేట జిల్లా కోర్టులో బార్ కౌన్సిల్ అధ్యక్షులు పుట్టపాక రవిని మర్యాదపూర్వకంగా ఎన్‌హెచ్‌ఆర్‌సి జిల్లా ప్రధాన కార్యదర్శి సంగెం రమేష్ మర్యాదపూర్వకంగా శనివారం కలిశారు. ఆయనతో పాటు ఉపాధ్యక్షులు కోమాండ్ల శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి జరుపుల ప్రవీణ్, నాయకులు జక్కా వెంకన్న, స్వామి,తదితరులు పాల్గొన్నారు.



# రాహూల్ జ్ఞాపకార్థంగా పాస్టర్స్ ఆత్మీయ సమ్మేళనం

**-హజరైన కాటారం సబ్ డివిజన్ పాస్టర్లు**

*కాటారం, మే 25, ప్రభాతవార్త*



కాటారం మండలకేంద్రంలోని గారెపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనీయర్ నాయకులు, మాజీ పిసీసీ సభ్యులు మంత్రి మల్లయ్య మనవడు కీ.శే. తాళ్లపల్లి రాహూల్ జ్ఞాపకార్థం అతని తల్లిదండ్రులైన తాళ్లపల్లి సరోజ-చిరంజీవి, కుటుంబ సభ్యులు శనివారం కాటారం సబ్ డివిజన్ స్థాయి అయిదు మండలాలైన కాటారం, మహముత్తారం, మహదేవపూర్, మల్హర్‌రావు, పలిమెల మండలాలకు చెందిన పాస్టర్స్, వారి కుటుంబాల ఆత్మీయ సమ్మేళనం, 70మంది పాస్టర్స్‌కి బైబిల్, భోజనం, బహుమతిని అందజేశారు. ఈసందర్భంగా రాహూల్ స్మృతులను తలుచుకొని అందరూ కలిసి కట్టుగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఆహ్వానాన్ని హజరైన ప్రతి ఒక్కరికి భోజన వసతిని కల్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర క్రిస్టియన్ సంఘం ప్రధాన కార్యదర్శి సన్నీ ఫ్రాన్సిస్‌తో పాటు కాటారం సబ్ డివిజన్ పాస్టర్స్ కమిటీ అధ్యక్షులు పాస్టర్ డేవిడ్ మార్క్, ఉపాధ్యక్షులు పాస్టర్ ఆదాము, కార్యదర్శి పాస్టర్ జీవ రత్నం, కోశాధికారి పాస్టర్ బన్నీలాల్, కాటారం మండల పాస్టర్స్ కమిటీ అధ్యక్షులు పాస్టర్ దానియేలు, మహముత్తారం మండల పాస్టర్స్ కమిటీ అధ్యక్షులు పాస్టర్ సుందర్ రావు, మహదేవపూర్ మండల పాస్టర్స్ కమిటీ అధ్యక్షులు పాస్టర్ చందు, మల్హర్‌రావు మండల పాస్టర్స్ కమిటీ అధ్యక్షులు పాస్టర్ పి.అబ్రహం, పలిమెల మండల పాస్టర్స్ కమిటీ అధ్యక్షులు పాస్టర్ జక్కయ్య మరియు సీనీయర్ కాంగ్రెస్ నాయకులు మంత్రి విజయ-రాజు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# రైతులు విత్తనాల కొనుగోళ్లలో జాగ్రత్తలు పాటించాలి

*నెక్కొండ, మే 25, ప్రభాతవార్త*

రైతులు విత్తనాలను కొనుగోలు చేసే ముందు తగిన జాగ్రత్తలు పాటించాలని నెక్కొండ మండల వ్యవసాయాధికారి నాగరాజు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ రైతులు విత్తనాలు విత్తన లైసెన్స్ కలిగి ఉన్న డీలర్ల నుండి కొనుగోలు చేయాలని, విత్తనాలు కొనుగోళ్ల సమయలో బిల్‌ను తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. అట్టి బిల్లును పంటకాలం పూర్తయ్యే వరకు తమ వద్ద ఉంచాలన్నారు. విత్తన ప్యాకెట్లు/సంచులను పంట పూర్తయ్యే వరకు కాపాడాలన్నారు. లూజు విత్తనాలను రైతులు కొనుగోలు చేయవద్దన్నారు. విత్తన ప్యాకెట్లు/సంచులపై లేబుల్స్ ఉన్న విత్తనా లను మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. బీటా-3 పత్తి విత్తనాలకు అనుమతి లేనందున అట్టి విత్తనాలను రైతులు వాడరాదన్నారు. రైతులు మార్కెట్లో లభ్యమయ్యే విత్తనాలలో ఒకే బ్రాండ్ విత్తనాల కోసం చూడకుండా, అన్ని రకాల పత్తి విత్తనాలను వాడుకో వాలన్నారు. అన్ని రకాల పత్తి విత్తనాలు ఇంచుమించు ఒకే దిగుబడిని ఇస్తాయన్నారు. రైతులు పాటించే పంట యాజమాన్య పద్ధతు లను అనుసరించి పంట దిగుబడులలో తేడా వస్తుందన్నారు. కావున రైతులు మార్కె ట్లలో లభించు పలు కంపెనీల విత్తనాలను సాగు చేసుకొని మేలైన యాజమాన్య పద్ధతులు పాటించినట్లయితే మంచి దిగుబడులు పొందవచ్చాన్నారు.

# ఫైనాన్స్ ఏజెంట్ల బాగోతం ఇంతింతా కాదయ్యా...

**-విశ్వదజనరామ.. చనిపోయిన వారిపై ఫైనాన్స్ తీసుకోరా మామా..!**

**-రెండేళ్ల క్రితం మృతిచెందిన వ్యక్తి పేరుతో ద్విచక్ర ఫైనాన్స్**

**-ఏజెంట్ల బాగోతంతో హవాక్కయిన మండల ప్రజలు**

*నల్లబెల్లి, మే 25, ప్రభాతవార్త*

మానవాలి మనుగడ కోసం ప్రజలను చైతన్యవంతం చేసేవిధంగా యోగి వేమన అనేక సూక్తులతో పద్యాలు రచిస్తే దానికి పేరడీగా కొంత మంది వ్యక్తులు చేసే బడా మోసాలపై పేరిడి పద్యాలు తయారవుతున్నాయి. దానికి చక్కని ఉదాహరణ ఫైనాన్స్ ఏజెంట్ల బాగోతం ఇంతింత కాదయ్య..! విశ్వదాజనరామ చనిపోయిన వారి పేరుతో ఫైనాన్స్ తీసుకోరా మామా! అనే చందంగా నేరాలు కొనసాగుతున్నాయి. వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని నందిగామ గ్రామానికి చెందిన భూక్య నాగేశ్వర్‌రావు కుమారుడు రెండు సంవత్సరాల క్రితం ఆత్మహత్య చేసుకొని మృతిచెందాడు. ఆ మృతిచెందిన వ్యక్తి పేరుతో కొంత మంది ప్రైవేటు బ్యాంక్ ఫైనాన్స్ ఏజెంట్లుగా అవతారమెత్తి చనిపోయిన వారి వ్యక్తుల పేరుతో ద్విచక్రంతో పాటు అనేక రుణాలు ఇతర వాహనాలపై రుణాలు ఇప్పిస్తూ దందా నడుపుతున్నట్లు మండలంలో బాహాటంగా ఈ తంతు ప్రచారం వినిపిస్తుంది. ఈ నేపథ్యంలో బాధితుని కథనం ప్రకారం నందిగామ గ్రామానికి చెందిన భూక్య నాగేశ్వర్‌రావు కుమారుడు 23-01-2022లో ఆత్మహత్య చేసుకొని మృతిచెందగా ఆ మృతిని పేరుతో నర్సంపేట పట్టణానికి చెందిన ఓ వ్యక్తి ఫైనాన్స్ ఏజెంట్‌గా చలామణి అవుతూ కొటెక్ మహీంద్రబ్యాంక్ ఖమ్మం బ్రాంచిలోని రాయల్ ఎన్‌ఫీల్డ్ వాహనాన్ని మరో వ్యక్తికి 24-01-2024న ఇప్పించాడు. ఇలా మూడు నెలలు దానికి సంబంధించిన వాయిదా చెల్లింపులు జరిపి మరో మూడు నెలలు గుర్తు తెలియని వ్యక్తి బకాయి పడటంతో మహీంద్ర బ్యాంక్ ఫైనాన్స్ రికవరి సెక్షన్ సిబ్బంది ఏ వ్యక్తి పేరుతో ఉన్నా అడ్రస్‌కు వెళ్లి విచారణ చేపట్టడంతో అసలు విషయం బయటపడింది. దీంతో రికవరి ఉద్యోగి అరవింద్ మృతుడు తండ్రి నాగేశ్వర్‌రావును చనిపోయిన ధృవీకరణ పత్రం ఇవ్వమని కోరడంతో మృతుడి తండ్రి ఒకేసారి నా కుమారుడు చనిపోయి రెండుసంవత్సరాలు అయింది నా కొడుకు పేరుతో ఈ సంవత్సరం జనవరిలో ద్విచక్ర వాహనం తీసుకోవడం ఏమిటని పేర్కొని ఇదేదో మోసంలా ఉందని రికవరి ఉద్యోగిని గ్రామస్తులతో గెరావ్ చేసి పోలీసులకు సమాచారం అందించాడు. దీంతో స్థానిక ఎస్ఐ రామారావు నందిగామ గ్రామానికి చేరకొని అరవింద్‌తో పాటు వరంగల్ కొటక్ మహీంద్ర బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్‌ను విచారించి వెంటనే ఏ వ్యక్తి మృతిచెందిన వ్యక్తి పేరుతో వాహనం తీసుకున్నాడని మీ కార్యాలయానికి వెళ్లి తెలియజేయాలని





పేర్కొన్నారు. ఈ తంతు మండలంలో దావనంలా వ్యాపించింది. నర్సంపేట పట్టణంలో గత కొన్ని రోజులుగా ఇలాంటి తంతులు కొంత మంది ప్రైవేటు బ్యాంక్ ఏజెంట్లు చేస్తున్నారని బాహటంగా వినిపిస్తున్నాయి. దీనిపై బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్ఐ రామారావు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా గతంలో రాష్ట్ర వ్యాప్తంగా ఇన్సూరెన్స్ పేరుతో నందిగామ గ్రామంలో జరిగిన అవినీతి బాగోతం మండల, జిల్లా ప్రజలు మరిచిపోక ముందే మరోమారు ఈ విధంగా ఇదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు నర్సంపేట ఏజెంట్‌తో కుమ్మక్కై మరోమారు ఇలా అవినీతి వరులకు అలవాటు పడుతున్నారని స్థానికులు, మండల ప్రజలు పేర్కొంటు న్నారు. ఏదేమైనప్పటికి ఇలాంటి సంఘటనలకు పాల్పడుతున్న వ్యక్తులను చట్టపరంగా కఠినంగా శిక్షించి బాదితులను ఇలాంటి వ్యక్తుల నుండి కాపాడాలని మండల ప్రజలు కోరుతున్నారు.



# జయశంకర్ వార్త

**జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ**

## చేనేత కార్మికులు ఆకలి చావులకి గురికాకుండా చూడాలి

**తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యాక్షుడు సత్యనారాయణ**

*మొగుళ్ళపల్లి,మే25,ప్రభాతవార్త :*



రాష్ట్రంలోని చేనేత కార్మికులు ఆత్మహత్యలు.. ఆకలి చావులకి గురికాకుండా ప్రభుత్వం వారికి ప్రత్యేక నిధులు కేటాయించి ఆదుకోవాలని తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యాక్షుడు భీమ నాధుని సత్యనారాయణ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం మండలంలోని వేములపల్లి గ్రామంలోని చేనేత సహకార సంఘాన్ని సందర్శించి కార్మికుల ఇబ్బందుల తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.చేనేత చేయుత పథకం కొనసాగించాలని, కార్మికులకు ఇందిరమ్మ గృహాలు మంజూరు చేయాలని,50 సంవత్సరాలు నిండిన వారికి 2 వేల పెన్షన్, హెల్త్‌కార్డులు, వర్క్‌షెడ్ నిర్మాణం కోసం భూమి కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఆయన వెంట కార్మికులు తదితరులు ఉన్నారు.

## పోలీసుల అదుపులో అక్రమ ఇసుక ట్రాక్టర్లు

*చిట్యాల, మే 25, ప్రభాతవార్త*



మండలంలోని నవాబుపేట గ్రామ శివారు చలివాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఏదేచ్ఛగా అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని గ్రామస్తులు 100కి ఫోన్ చేసినట్లు చెప్పారు. స్పందించిన పోలీసులు చలివాగుపై దాడులు జరిపి అక్రమంగా ఇసుక లోడ్ చేస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా చలివాగు నుండి అక్రమంగా ఇసుక తరలించకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. అయితే కాంగ్రెస్ నాయకులు ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై పోలీసులను వివరణ కోసం యత్నించగా అందుబాటులోకి రాలేదు.

## బిట్స్‌లో ముగిసిన వేసవి శిక్షణ శిబిరం

*నర్సంపేట, మే 25, ప్రభాతవార్త*



బాలాజీ విద్యా సంస్థలలో భాగమైన బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్‌లో శనివారంతో వేసవి శిక్షణ శిబిరం ముగిసింది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డా.ఏ.రాజేంద్రప్రసాద్‌రెడ్డి, ట్రెజరర్ డా.ఎ.వనజలు హాజరై మాట్లాడుతూ వేసవి సెలవుల్లో పిల్లలు మొబైల్స్ ఫోన్స్ తదితర వాటికి దూరంగా ఉండటానికి వేసవి శిక్షణ శిబిర కార్యక్రమం ఏప్రిల్ 29 నుండి మే 25 వరకు విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు.అనంతరం విద్యార్థులు శిక్షణ శిబిరంలో నేర్చుకున్న ప్రతిభను ప్రదర్శించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ చేతుల మీదుగా సర్టిఫికెట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరి డా.రాజేశ్వర్‌రెడ్డి,ప్రిన్సిపాల్ జ్యోతి, బాలాజీ టెక్నోస్కూల్ ప్రిన్సిపాల్ పి.రాజేంద్రప్రసాద్‌రెడ్డి, సిఏవో సురేష్, ఉపాధ్యాయ బృందం విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపునకు విస్తృత ప్రచారం

బయ్యారం,మే25,(ప్రభాతవార్త



వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపుకై శనివారం మండలకేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి మాట్లాడుతూ నిత్యం నిరుద్యోగుల పక్షాన నిలబడే తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే నిరుద్యోగుల సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. మండలంలోని కొత్తపేట, గందంపల్లి, కోటగడ్డ, సింగారం గ్రామాల్లో ప్రచారం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయిని శ్రీనివాస్‌రెడ్డి, సుమన్, శ్రీనివాస్, సంపత్, భాస్కర్‌రెడ్డి, బీరెడ్డి శ్రీనివాస్, రావుల శ్రీనివాస్, ఖాదర్, జాని, రాంబాబు, పలు గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో భూక్య ప్రవీణ్‌నాయక్, కిషన్‌నాయక్, సాల్లా సురేష్, సతీష్, రవి, దుర్గారావు, ఉమారాణి, వీరలక్ష్మి, లలిత, యాకుబ్‌పాషా, దేవి, అనిత, వెంకన్న, రాందాసు, బానుచంద్రు, సీతారాములు, వెంకన్న, రాంబాబు, నర్సయ్య, లక్ష్మి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు కొనుగోలు చేసే విత్తనాలకు రశీదులు తీసుకోవాలి

కేసముద్రందూరల్,మే25,(ప్రభాతవార్త



వర్షాకాల సీజన్ ప్రారంభమవుతున్నందున రైతులు కొనుగోలు చేసే విత్తనాలకు తప్పనిసరిగా రశీదు తీసుకోవాలని ఏఈవో మేఘన అన్నారు. శనివారం మండలంలోని కల్వల,గాంధీపురం గ్రామాల్లో ఏర్పాటు చేసిన మావేశంలో ఆమె మాట్లాడుతూ లైసెన్స్ గల దుకాణాల్లో మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. రశీదులో లాట్ నెంబర్, ధర ఉండేలా చూసుకోవాలన్నారు. పంట దిగుబడి అయ్యేంత వరకు బిల్లు ఉంచుకోవాలన్నారు. గ్రామాల్లో లూస్ గింజలు విక్రయిస్తే తీసుకోవద్దన్నారు. అదేవిధంగా రైతులకు జీలుగు విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఆధార్‌కార్డు జిరాక్స్ తీసుకొచ్చి విత్తనాలను తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో గండి శ్రీనివాస్, రమేష్, శ్రీనివాస్, రామ్, నర్సయ్య సతీష్, సుధాకర్, మురళి, దేవేందర్‌రెడ్డి, చంద్రం, బద్రులాల్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపురం వాకర్స్ అసోసియేషన్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక

దుగ్గొండి, మే 25, (ప్రభాతవార్త

వెంకటాపురం వాకర్స్ అసోసియేషన్ నూతన గ్రామ కమిటీ అధ్యక్షునిగా కక్కెర్ల సాంబయ్యను కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని వెంకటాపురం గ్రామంలో శనివారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులుగా ముత్యాల నగేష్, కార్యదర్శి తాళ్లపెల్లి వీరస్వామి, ట్రెజరర్ కొనకటి రాజ్‌కుమార్, ఏరుకొండ కర్ణాకర్, కెక్కర్ల రమేష్, పొగాకు రమేష్, గొర్కటి రఘుపతి, గొర్కటి రాజు, తదితరులను ఎన్నుకున్నారు.



## మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలి

### -టిపిసిసి ఎస్టిసెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ వెంకట్‌నాయక్

మహబూబాబాద్,మే25,(ప్రభాతవార్త



ఈ నెల 27న జరిగే వరంగల్-ఖమ్మం-నల్గొండ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని టిపిసిసి ఎస్టి సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్ పిలుపునిచ్చారు. శనివారం మున్సిపాలిటి పరిధిలోని 14,15,16వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసి సామాజిక వర్గానికి చెందిన మల్లన్న తెలంగాణ ఉద్యమంలో అనేక సేవలందించారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అనేక అక్రమ కేసులు పెడితే జైలుకూడా వెళ్లాడని అన్ని తట్టుకొని నిలబడ్డాడన్నారు. అతని పోరాట పటిమను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చిందన్నారు. నిరంతరం నిరుద్యోగుల సమస్యలపై గళమెత్తే మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించి చట్టసభల్లోకి పంపిస్తే వారి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తాడన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ పోతురాజు రాజు, నాయకులు రామచంద్రు, బోద రాము, భూక్య హరి, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాగొంతుక సుప్రీం కోర్టు న్యాయవాది శేషగిరిరావుగౌడ్‌ను గెలిపించాలి

నర్సంపేట, మే 25, (ప్రభాతవార్త



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో ప్రజాగొంతుక లాంటి సుప్రీం కోర్టు న్యాయవాది ఈద శేషగిరిరావుగౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్‌గౌడ్ పిలుపునిచ్చారు. నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో శేషగిరిరావుగౌడ్‌ను గెలిపించాలని కోరుతూ నర్సంపేట మండలంలోని ఇటుకాలపల్లి, మహేశ్వరం లక్నెపల్లి, గురిజాల గ్రామంలో శనివారం మోకుదెబ్బ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్‌గౌడ్ మాట్లాడుతూ రాజ్యాంగం పట్టభద్రులకు కల్పించిన హక్కులు, సంక్షేమ అభివృద్ధి ఫలాలు పొందాలంటే చట్ట సభలో నిలదీసే సత్తా గల విద్యావేత్త శేషగిరిరావుగౌడ్ మాత్రమే అన్నారు. ఉన్నత విద్యావంతుడైన అభ్యర్థిని చట్టసభకు పంపించినప్పుడే న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకటేశ్వర్లుగౌడ్, మండల కమిటీ ఉపాధ్యక్షులు గొడిశాల అశోక్‌గౌడ్, గుండెబోయిన కిరణ్‌సాగర్‌గౌడ్, లక్నెపల్లి గౌడ సంఘం అధ్యక్షులు మద్ద సురేష్‌గౌడ్, పరాచికపు రంఎష్, దార దిలీప్, గన్న రాజేష్, ఐలోని, ప్రశాంత్, ఆరెపల్లి సాయికుమార్, సూత్రపు కళ్యాణ్, ఎమ్ము కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో కించపరిచేలా పోస్టులు పెట్టిన వ్యక్తిపై కేసు నమోదు

చెన్నారావుపేట, మే 25, (ప్రభాతవార్త

సోషల్‌మీడియాలో ఒకరిపై కించపరిచేలా పోస్టులు పెట్టిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ గూడ అరుణ్ తెలిపారు. మండలంలోని చెన్నారావుపేట గ్రామ శివారు ఈర్యతండా గ్రామానికి చెందిన సుమన్ అనే వ్యక్తి ఇటీవలే సోషల్‌మీడియాలో అధికార పార్టీ ప్రజాప్రతినిధిపై వ్యతిరేకంగా కించపరిచేలా పోస్టులు పెట్టాడని ఇందుకు వారిచ్చిన ఫిర్యాదు మేరకు సుమన్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఇలానే సోషల్‌మీడియా ఎలాంటి ఆధారాలు లేకుండా కించపరిచేలా వ్యతిరేకంగా పోస్టులు పెట్టడం చట్టరీత్యా నేరమన్నారు. వ్యక్తుల స్వేచ్ఛను బంగం కలిగించకూడదన్నారు. అలాంటి వాటికి ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించడం మంచిది కాదన్నారు. ఇందుకు బాధ్యులపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

## తీన్మార్ మల్లన్న అధిక మెజార్టీతో గెలువడం ఖాయం

మరిపెడ,మే25,(ప్రభాతవార్త



ఈ నెల 27న జరుగనున్న వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న అధిక మెజార్టీతో గెలువడం ఖాయమని పట్టణ కాంగ్రెస్‌పార్టీ మైనార్టీ అధ్యక్షుడు ఎం.డి ధీమా వ్యక్తం చేశారు. శనివారం ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రులకు న్యాయం జరుగాలంటే తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు. పేదల పక్షాన, నిరుద్యోగుల పక్షాన నిరంతరం పోరాడే వ్యక్తి తీన్మార్ మల్లన్న అన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త యుద్దసైనికుల్లా పనిచేసి పార్టీకి భారీ మెజార్టీ అందించాలన్నారు. ఆయన వెంట పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

## రాకేష్‌రెడ్డి విజయం కోసం హోరెత్తిన బిఆర్ఎస్ ప్రచారం

బయ్యారం,మే25,(ప్రభాతవార్త



వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ మండలంలోని బిఆర్ఎస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలపార్టీ అధ్యక్షుడు తాత గణేష్ మాట్లాడుతూ ఏనుగుల రాకేష్‌రెడ్డి సమాజ సేవకోసమే పార్టీలో చేరాని ఉన్నత విద్యావంతుడని ఇలాంటి అరుదైన నాయకులు చట్టసభల్లో ప్రవేశించినట్లైతే లక్షల మంది నిరుద్యోగుల సమస్యలు పరిష్కరిస్తారన్నారు. ఈ నెల 27న జరిగే ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో సంపత్, యాకయ్య, నవీన్, ఉదయ్, లెనిన్, శ్రీకాంత్, గణేష్, రమేష్, గణేష్, నాగరాజు, రవి, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారం సొసైటిలో జిలుగు,జనుము విత్తనాల పంపిణీ

బయ్యారం,మే25,(ప్రభాతవార్త

మండలంలోని సొసైటీలో పాక్స్ ఏవో రాజి శనివారం జిలుగు, జనుము విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిలుగులు 30కేజీల బ్యాగ్ ధర రూ.1116, జనుము 40కేజీల బ్యాగ్ రూ.1448గా ఉందని మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు తమ భూమి పట్టాదారు పాస్‌పుస్తకం జిరాక్స్, ఆధార్‌కార్డు జిరాక్స్ తీసుకొచ్చి విత్తనాలను తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో సురేష్, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.



# కోరగుట్ట లక్ష్మినర్సింహాస్వామి ఉత్సవాలు



**నెల్లికుదురు, మే 25, ప్రభాతవార్త**

మండలంలోని నర్సింహులగూడెం గ్రామం శివారు కోరగుట్టపై స్వయంభుగా వెలిసిన లక్ష్మినర్సింహాస్వామి ఉత్సవాలను గత రెండు రోజులుగా నిర్వహిసున్నాని,నేడు గుట్టచుట్టు బండ్లు తిరుగుడు పండుగా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు మద్దినేని ఐలయ్య తెలిపారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ.... లక్ష్మినర్సింహాస్వామి ఉత్సవాలను ప్రతి సంవత్సరం మూడు రోజులు నిర్వహిస్తారని, ఈ సంవత్సరం శుక్రవారం రోజున స్వామివారికి తోరణ మహోత్సవం, శనివారం స్వామివారి కళ్యాణ కార్యక్రమంతోపాటు నేడు స్వామివారు గుట్టపై వెలిసినందున గుట్టచుట్ల వాహనాలు, ఎడ్లబండ్ల ప్రదక్షణ వంటి కార్యక్రమాలతో అంగరంభవైభోవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాగ స్వామి కళ్యాణ కార్యక్రమాన్ని పురష్కరించుకుని గ్రామానికి చెందిన కీ.శే కొండ్లె నర్సయ్య జ్ఞాపకార్ధం కుటుంబ సభ్యులు దాదాపు 1వెయ్యి మంది భక్తులకు అన్నధాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శఠగోపం లక్ష్మినర్సింహాచార్యులు, రాయాచార్యులు, ఆలయ కమిటీ సభ్యులు, ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## రాకేష్ రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించాలి

**తొర్రూరు, మే 25, ప్రభాతవార్త**

వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని గెలిపించాలని అమ్మాపురం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ముద్దం వీరారెడ్డి కోరారు. ఆదేశాల మేరకు శనివారం మండంలోని అమ్మాపురం గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు పట్టభద్రుల ఇంటికెళ్ళి ఓటును అభ్యర్థించారు. ఈ సందర్భంగా ముద్ధం వీరారెడ్డి మాట్లాడుతూ పట్టభద్రులు, నిరుద్యోగుల సమస్యలు పరిష్కారం కావాలంటే ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుక రాకేష్ రెడ్డిని శాసన మండలికి పంపించాలని అన్నారు. పుట్టిన ఓరుగల్లు రుణం తీర్చుకోవడానికి విదేశాలలో లక్షల జీతాన్ని వదులుకొని వచ్చిన వ్యక్తి అని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ మాయమాటలు నమ్మి పట్టభద్రులు మోసపోవద్దని సూచించారు. ఈ నెల 27న జరిగే పట్టభద్రుల ఉప ఎన్నికల్లో ఏనుగుల రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మోజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో యూత్ అధ్యక్షుడు గుంటుక వెంకటేష్, నాయకులు యాసారపు వెంకటేశ్వర్లు, మార్క శ్రీనివాస్ గౌడ్, బొమ్మెర బాషా, జనగాం యాకయ్య, ఏనుగంటి శ్రీకాంత్ పాల్గొన్నారు.



## తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలి



**చిన్నగూడూరు, మే 25, ప్రభాతవార్త**

ఈ నెల 27న జరిగే వరంగల్-ఖమ్మం-నల్గొండ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ మండలపార్టీ నాయకులు కోరారు. శనివారం తీన్మార్ మల్లన్న విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం నిరుద్యోగులకు అండగా ఉండే మల్లన్నకు ఓటు వేసే చట్ట సభల్లో నిరుద్యోగుల సమస్యలను పరిష్కరిస్తాడన్నారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ ప్రధాన కార్యదర్శి సుదగాని నగేష్, గ్రామపార్టీ అధ్యక్షుడు బత్తెం రమేష్, ఇందిరమ్మ కమిటీ అధ్యక్షుడు గంగరబోయిన శ్రీను, గ్రామపార్టీ ఉపాధ్యక్షుడు గంగాధరి ఉప్పలయ్య, జనసమితి గ్రామపార్టీ అధ్యక్షుడు గాడిపెల్లి అనిల్, శ్రీను, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్నను అఖండ మెజార్టితో గెలిపించాలి

### - ఎమ్మెల్యే మట్టా రాగమయి

**కల్లూరు, మే 25, ప్రభాతవార్త**

ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సి కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను ఈ నెల 27న జరిగే ఎమ్మెల్సి ఎన్నికల్లో అఖండ మెజార్టితో గెలిపించాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి కోరారు. శనివారం కల్లూరులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో పది సంవత్సరాలు పాలించి అప్పుల రాష్ట్రంగా చేసిన కేసీఆర్ రాష్ట్రాన్ని అబాసు పాలు చేశారని గుర్తు చేశారు. పట్టభద్రులు ఆలోచించి సిపిఐ, సిపిఎం బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్ధి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, డిసిసి అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, కోఆర్డినేటర్ రాయల నాగేశ్వరరావు, మండల సీనియర్ నాయకులు పసుమర్తి చందర్‌రావు, భాగం ప్రభాకర్‌రావు, అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే రాగమయి మండల పరిధిలోని పెద్దకోరుకొండి గ్రామంలో ఓ వివాహ కార్యక్రమంలో పాల్గొని నవ దంపతులను ఆశీర్వదించారు.



## ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం

కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళావాలలో సోమవారం జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సెక్టార్ అధికారి పులి సాంబశివుడు, నోడల్ అధికారి చంద్రశేఖర్, పర్యవేక్షకులు బాబ్జి ప్రసాద్, ఎన్నికల మండల నిఘా అధికారి స్టాలిన్, అన్వర్‌లు తెలిపారు. నాలుగు పోలింగ్ కేంద్రాలు, 20 మంది పోలింగ్ సిబ్బంది, 15 మంది పోలీస్‌లతో పాటు 3,709 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు వారు తెలిపారు. ఉదయం గం. 8.00ల నుండి సాయంత్రం గం. 4.00ల వరకు జరిగే ఈ ఎన్నికల సందర్భంగా మండలంలో 144 సెక్షన్‌తో పాటు మద్యం దుకాణాలు సోమవారం సాయంత్రం వరకు పూర్తిగా బంద్ చేసి ఉంటాయని ఎస్సై షేక్ షాకీర్ తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రజలందరు సహకరించాలని వారు కోరారు.

## ఎమ్మెల్సీగా రాకేష్‌రెడ్డిని గెలిపించండి



**ఇనుగుర్తి, మే 25, ప్రభాతవార్త**

ఖమ్మం..వరంగల్..నల్గొండ ఎమ్మెల్సీ అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన ఎమ్మెల్సీ ఎనుగుల రాకేష్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని మండలంలోని చిన్ననాగారం గ్రామంలో పార్టీ శ్రేణులు విస్తృత ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షులు మద్దెల సుధాకర్, జిల్లా నాయకులు భూక్య బాలాజీ నాయక్, బైరు కోంరయ్య, వోడపల్లి కొండయ్య, బైరు భద్రయ్య, బొబ్బల ముత్తయ్య, నిడిగంటి యాదగిరి, సారయ్య, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# చెన్నకేశవ ఎంత పనిచేశావ్

### తామిద్దరం చనిపోతున్నాం

### క్షణికావేశంలో యువతి బలి.. రైలుకింద పడి ఆత్మహత్య

**ఖమ్మం క్రైం, మే 25, ప్రభాతవార్త:**

ఖమ్మం సారధినగర్‌కు చెందిన ఓ యువకుడితో సెల్‌ఫోన్‌లో ఏర్పడిన పరిచయం క్షణికావేశంలో యువతి బలైనా సంఘటన ఇది. చెన్నకేశవ అనే యువకుడితో నిత్యం చరవాణిలో మాట్లాడుతున్న తీరును పసిగట్టిన యువతి తల్లిదండ్రులు మందలించడంతో ఆమె ఈ ఘాతుకానికి పాల్పడింది. కేవలం ఫోన్‌లో ఏర్పడిన పరిచయం తమ కూతురును బలి తీసుకున్నారని తల్లిదండ్రులు ఖమ్మం నగరంలోని త్రిటౌన్ పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసిన వివరాలు ఇలా ఉన్నాయి. నగరంలోని జూనియర్ కళాశాలలో ఇటీవల ఇంటర్మీడియట్ చదువుతున్న తరుణంలో కొన్ని సబ్జెక్టులు ఫెయిలవ్వడం జరిగింది. తరుచూ ఫోన్ చూడవద్దని ఈ సారి జరిగే సప్లమెంటరీ పరీక్షలకు హాజరుకావాలని తల్లిదండ్రులు మందలించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో కాశిబుగ్గ అంబేద్కర్ నగర్‌కు చెందిన చెన్నకేశవ (19) అతనితో ఫోన్‌లో పరిచయమయ్యారు. పరీక్షలు ఫెయిలయిన అనంతరం కేశవ వెల్లుల్లి అల్లం వ్యాపారం చేయడం వల్ల నష్టపోయినట్లు తెలుస్తోంది. ఈ తరుణంలో ఇంటివద్దనే ఖాళీగా ఉండటం యువకుడు సుష్మ అనే యువతి ఇంట్లో చెప్పకుండా ఖమ్మం నుండి వరంగల్‌కు చేరుకున్నారు. వాళ్లిద్దరు కలిసి చనిపోతున్నామని ఆమె తల్లి ఫోన్ ద్వారా సమాచారాన్ని అందజేశారు. అందజేసిన పదినిమిషాలకు ఖాజీపేట, వరంగల్ రైల్వేస్టేషన్ మధ్య వెళ్లుతున్న ఎక్స్‌ప్రెస్ రైలు కింద పడి బలవన్మరణానికి పాల్పడ్డారు. సారధి నగర్‌కు చెందిన సుష్మ (17) అనే యువతి వరంగల్ రైల్ పట్టాలపై ఆత్మహత్యకు పాల్పడింది. కాశిబుగ్గకు చెందిన చెన్నకేశవ అనే యువకుడు వరంగల్ రైల్వేస్టేషన్ సమీపంలోని ఏడు మోరిల వద్ద నవజీవన్ రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రైలు పట్టాలు ప్రేమ జంట ఆత్మహత్యకు పాల్పడిన తీరు తెన్నులపై కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకొని ఘటనకు గల కారణాన్ని తెలుసుకున్నారు. ఆత్మహత్యకు పాల్పడిన సమయంలో యువతి అక్కడిక్కడే మృతి చెందగా మృతదేహన్ని ఎంజిఎం మార్చురికి తరలించారు. తీవ్ర గాయాలు పాలైన చెన్నకేశవ కూడా అదే ఆస్పత్రికి తరలించారు. మృతురాలు మీద గతంలో ఖమ్మం త్రిటౌన్ పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదైన విషయం తెలిసిందే. ఆత్మహత్యకు చేసుకున్న వివరాలను బందువులకు సమాధానం అందిన వెంటనే అసలు మీరద్దరు ఈ ఘాతుకానికి ఎందుకు పాల్పడ్డారో పూర్తి వివరాలు తెలియజేస్తామని వరంగల్ రైల్వే పోలీసులు పేర్కొన్నారు.

## ట్రాక్టర్ డ్రైవర్‌పై వ్యక్తి దాడి

**మధిరరూరల్, మే 25, ప్రభాతవార్త:**

మధిర మండల పరిధిలోని దెందుకూరు గ్రామంలో ట్రాక్టర్ డ్రైవర్‌పై ఓ వ్యక్తి దాడి చేసిన సంఘటన శుక్రవారం జరిగింది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. దెందుకూరు గ్రామానికి చెందిన ముత్తినేని శ్రీనివాసరావు అనే వ్యక్తి ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్న ఇస్లావత్ సోమ్లానాయక్(కిట్టు)ను కులం పేరుతో దూషిస్తూ దాడికి పాల్పడినట్లు తెలిపారు. ఈమేరకు సోమ్లానాయక్ ముత్తినేని శ్రీనివాసరావుపై మధిర రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. తనపై దాడిచేసిన శ్రీనివాసరావుపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని సోమ్లానాయక్ విజ్ఞప్తి చేశాడు.

## విత్తన దుకాణాల తనిఖీ

**చండూరు, 25మే, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని పలు విత్తన దుకాణాలను శనివారం వ్యవసాయ అధికారి ఎం.రేవతి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా షాపుల్లో స్టాక్ రిజిస్టర్‌లు, బిల్లులు పరిశీలించారు. రైతులకు విత్తన ప్యాకెట్‌లు ఎమ్మార్పి ధరకు మాత్రమే విక్రయించాలని సూచించారు. లేనిఎడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు విత్తనాలు కొన్న బిల్లులు, విత్తన ప్యాకెట్‌లు పంటకాలం పూర్తి అయ్యేవరకు భద్రపరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో నిఖిల్‌కుమార్, నాగార్జున పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యత క్యాంపులో ప్రతిభ కనబరిచిన ఆలేరు ఎన్సిసి విద్యార్థులు

ఆలేరు ప్రభాతవార్త:

ఈనెల 14వ తేదీ నుండి 12 రోజుల పాటు హైదరాబాద్ మేడ్చల్ సీఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన నేషనల్ ఇంట్రిగేషన్ క్యాంపు ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ జాతీయ క్యాంపులో పాల్గొని సర్టిఫికెట్లు పొందిన ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్సిసి విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్యామసుందరి, ఎన్సిసి అధికారి దూడల వెంకటేష్‌లు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్సీసీలో శారీరక దృఢత్వం కోసమే కాక మానసిక వికాసానికి తోడ్పడే విధంగా శిబిరాలు ఉండడం విద్యార్థులకు భావి జీవితంలో ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఈ జాతీయ క్యాంపు ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ ద్వారా విద్యార్థులు వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులను కలుసుకొని, వారి వారి సంస్కృతులు తెలుసుకోవడం తద్వారా జాతీయ




సమైక్యతకు తోడ్పడతారని అన్నారు. ఈ జాతీయ క్యాంపులో సర్టిఫికెట్లు పొందడం విద్యార్థులకు ఎంతో ఉపయుక్తమని అవి సాధించడం వల్ల భవిష్యత్తు చదువుకు తోడ్పడతాయని అన్నారు. సర్టిఫికెట్లు పొందిన మంతపురి జయశ్రీ, కోనపురం వైష్ణవి, కొరుటూరు వైష్ణవిలకు పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.

## రాకేష్ రెడ్డికి 1వ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకష్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింఈతల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. జిల్లా పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ.. ప్రశ్నించే గొంతుక రాకేష్ రెడ్డి కావాలా ప్రభుత్వానికి డబ్బా కొట్టె వ్యక్తి కావాలా, ఒక్కసారి ఆలోచన చేయాల్సి న అవసరం పట్ట భద్రులకు ఎంతైనా ఉందని అన్నారు. కాంగ్రెస్ గవర్నమెంట్ ఫెల్యూర్ గవర్నమెంట్ అని ఎద్దేవా చేసారు. ప్రభుత్వం ఏర్పడి 6 నెలలు కావడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంట్ కోతలు రైతుల కన్నీళ్లు చూడడం తప్ప కాంగ్రెప్ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమి లేదని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు వెలు వడగానే రాష్ట్రంలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటాయని అతి కొద్ది కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోవడం ఖాయమని, రాష్ట్ర ప్రజలందరూ కేసీఆర్‌నే కోరుకుంటున్నారని అన్నారు. అదేవిధంగా ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డి ప్రభుత్వంతో మాట్లాడి, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడం, ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు



పరిష్కరించడంతో పాటు ప్రభుత్వం పెద్ద పెండింగ్‌లో ఉన్న, ప్రైవేట్, ఇంటర్, డిగ్రీ కళాశాల, స్కాలర్షిప్ ఫీజు రియాంబర్స్మెంట్ విడుదల చేయడంలో రాకేష్ రెడ్డి ప్రధాన పాత్ర పోషిస్తాడని అన్నారు. ఇవన్నీ సాధ్యం కావాలంటే పట్టభద్రులు ఆలోచించి సీరియల్ నెంబర్ 3పై మొదటి ప్రాధాన్యత ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, పట్టణ అధ్యక్షులు కార్యదర్శిలు రచ్చ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ అమరేందర్, కొలుపుల అమరేందర్, రచ్చ శ్రీనివాస్ రెడ్డి, మైనారిటీ నాయకులు, బబ్లు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

పెండింగ్‌లో ఉన్న కార్మికుల వేతనాలను తెలంగాణ ప్రభుత్వం విడుదల చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అధ్యక్షతన జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిదిగా హాజరై భూపాల్ మాట్లాడుతూ.. మూడు నెలలుగా వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని, వెంటనే ప్రభ్తువం స్పందించి కార్మికుల వేతనాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ ప్రభుత్వం పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాల జీఓలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.పాషా, గొరిగి




సోములు, జిల్లా సహాయ కార్యదర్శులు మాయ కృష్ణ, బోడ భాగ్య, తుర్కపల్లి సురేందర్, సుబ్బారు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ధ్యాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పశుగ్రాసం బహుకరణ

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామానికి చెందిన సుద్దాల దక్షిణామూర్తి, వెన్నకూచి సందీప్ శర్మలు ధ్యాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాజాపేట మండలం చల్లూరు గ్రామంలో గల గోశాలకు దాదాపు రెండు వేల దేశీ ఆవులకు సరిపడే ట్రాక్టర్ గడ్డిని బహుకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తల్లిలాగా భావించే గోమాతను గోవధకు దూరంగా ఉంచాలని ఉద్దేశంతో ఈ ధ్యాస ఫౌండేషన్ వారు చేస్తున్నటువంటి పుణ్య కార్యక్రమానికి తోచిన సహాయం అందజేయాలని, దాతలు ముందుకు వచ్చి గోమాతకు పశుగ్రాసం సమర్పించాలని కోరారు.

## ప్రశ్నించే గొంతు తీన్మార్ మల్లన్న గెలుపు కొరకు నిరుద్యోగ, యువత కీలక పాత్ర పోషించాలి

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



ఈనెల 27న జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు కోసం నిరుద్యోగ యువత కీలక పాత్ర పోషించాలని, భువనగిరి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం భువనగిరి పట్టణ పరిధిలోని ఎస్వి హోటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట ్లాడుతూ.. నిరుద్యోగ యువ కులంతా ఏకమై మల్లన్న గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు. యువజన కాంగ్రెస్‌లో కష్టపడి పనిచేసిన వారికి నామినేటెడ్ పోస్టులు, త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, ప్రమోద్ కుమార్, ఒక్కదుగా సోమయ్య, తంగళ్ళపల్లి రవికుమార్, కౌన్సిలర్లు, యువజన సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దశరధను పరామర్శించిన కాసం

ఆలేరు ప్రభాతవార్త:



ఆలేరు మున్సిపల్ పరిధిలో బహదూర్ పేటలో ఇటీవల బహదూర్ పేట మాజీ సర్పంచ్ జంపాల దశరధ భార్య జంపాల సుజాత అనారోగ్యంతో మృతి చెందడంతో ఈ విషయాన్ని తెలుసుకుని శనివారం బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు కుటుంబాన్ని పరామర్శించారు. వారి వెంట బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమార స్వామి, జిల్లా అధికార ప్రతినిధి తునికి దశరధ, పట్టణ అధ్యక్షులు నంద గంగేష్, ప్రధాన కార్యదర్శి పులిపలుపుల మహేష్, నరేందర్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కంతుల శంకర్, కళ్లెం రాజు, ఐడియా శ్రీనివాస్, జెట్టా వెంకటేష్, పాత్రికేయులు కుళ్ళ సిద్ధులు, కోరుటూరి ఉపేందర్, దయ్యాల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## రాకేష్ రెడ్డిని గెలిపించాలి

ఆలేరు ప్రభాతవార్త:



నల్లగొండ వరంగల్ ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఆలేరు మున్సిపల్ పరిధిలో 11.12వ వార్డులలో ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ నేతలు ఆరు గ్యారంటీల స్కీములు అంటూ అరచేతిలో వైకుంఠం చూపి అధికారంలోకి వచ్చారని మండిపడ్డారు. ప్రజలంతా కేసీఆర్‌ని కోరుకుంటున్నారని అన్నారు. పట్టభద్రులంతా విజ్ఞతతో ఆలోచించి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెల్లీ నర్సింహులు, జింకల భరత్, ఎండి.మహమూద్, సిద్ధులు, జలంధర్ పాల్గొన్నారు.

## ప్రేమేందర్ రెడ్డిని గెలిపించాలి



మోటకొండూర్ ప్రభాతవార్త:

మోటకొండూర్ బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జల ప్రియమేందర్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్ అన్నారు. ఆయన శనివారం పట్టభద్రుల ఇంటింటికి వెళ్లి బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జల ప్రేమేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఓటర్లను ఉద్దేశించి రచ్చ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై ఉద్యమాలు నిర్వహిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడని, ప్రశ్నించే గొంతుకని శాసనమండలికి పంపించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు తండా కృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు చిర్ర రవీందర్ రెడ్డి, గాజుల బాలరాజు, సీనియర్ నాయకులు మాజీ జిల్లా కార్యదర్శి పీసరి తిరుమలరెడ్డి, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి బైరపాక స్వామి తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు పూర్తి చేయాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**

*రేగొండ, మే 25, ప్రభాతవార్త*



జూన్ 10వ తేదీ వరకు అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన పనులను పూర్తి చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. శనివారం మండలంలోని బాగిర్తిపేట, గూడెప్పల్లి, మడతపల్లి, రంగయ్యపల్లి, గోరి కొత్తపల్లి మండలంలోని రూపిరెడ్డిపల్లి, చిన్నకోడెపాక గ్రామాల్లోని ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పురోగతిని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ..విద్యార్థులు మంచిగా చదువుకునేందుకు అనువుగా ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాల కల్పనకు మరమ్మత్తు పనులు చేపట్టినట్లు తెలిపారు. పాఠశాలలు పున:ప్రారంభం నాటికి ఒక్క పని పెండింగ్ లేకుండా అన్ని పనులు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. మండలంలో 26పాఠశాలల్లో మౌళిక సదుపాయాల కల్పనకు కోటాెి 17లక్షలతో పనులు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచడం లక్ష్యంగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి పాఠశాలల్లో కావలసిన మౌళిక వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. పాఠశాలలో విద్యుత్, మంచినీరు, మరుగుదొడ్లు, హ్యాండ్ వాష్, ప్లాట్‌ఫామ్ వంటి మౌళిక వసతులతో పాటు చిన్న చిన్న మరమ్మత్తు పనులు సైతం పూర్తి చేయాలని అన్నారు. బాగిర్థిపేట జిల్లా పరిషత్ పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో మరమ్మత్తులకు 4లక్షల20వేలు, గూడెప్పల్లి ప్రాథమిక పాఠశాలకు 8లక్షల 50వేలు, మడతపల్లి జిల్లా పరిషత్ పాఠశాల, రంగయ్యపల్లి జిల్లా పరిషత్ పాఠశాలకు 6లక్షల 55వేల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. బాగిర్థిపేట గ్రామంలో డ్రైనేజీ మోరీలు పగిలిపోవడం వల్ల రవాణాకు ఇబ్బంది కలుగుతుందని నూతన మోరీలు నిర్మించాలని గ్రామస్థులు చేసిన విజ్ఞప్తి మేరకు పరిశీలించిన కలెక్టర్ మోరీల నిర్మాణానికి ప్రతిపాదనలు అందజేయాలని ఎంపిడిఓ వెంకటేశ్వర్లుకు సూచించారు. గోరికొత్తపల్లి మండలంలోని రూపిరెడ్డిపల్లి ప్రైమరీ పాఠశాలకు 3.95లక్షలు, చిన్న కోడెపాక ప్రైమరీ పాఠశాలకు 3.70లక్షలు, ప్రాథమికోన్నత పాఠశాలకు 10?70లక్షలు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. పాఠశాలల్లో మైదనాలను ఉపాధి హామీ పథకం నిధులతో చదును చేపట్టాలని అన్నారు. రానున్న హరితహారంలో పండ్ల మొక్కలు నాటేందుకు కార్యచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. చిన్నకోడెపాక పాఠశాల ఆవరణలో ఉన్న అంగన్‌వాడీ భవన మరమ్మతులు చేపట్టాలని తెలిపారు. పాఠశాల ఆవరణలో వర్షపు నీరు నిలుస్తుందని, నీరు నిల్వకుండా చదును చేయాలని ఆదేశించారు. పాఠశాలలో మైదానం చాలా పెద్దగా ఉందని మోడల్ పాఠశాలగా అభివృద్ధి చేయాలని ఆదేశించారు. సమస్యలు అలాగే కొనసాగితే తదుపరి తగు చర్యలు తీసుకోవాలని తెలి పారు. బిల్లుల చెల్లింపులు జరిగిన ప్రతి పైసా లెక్కలు పక్కాగా ఉండాలని, చెల్లింపు వివరాలను రిజిష్టర్‌లె నమోదులు చేయాలన్నారు. ఇంకను చేపట్టా ల్సి న పనులుంటే ప్రతిపాదనలు పంపాలని పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు ఉండాలని తెలిపారు. మన ఊరు-మన బడిలో చేపట్టిన పనుల్లో ఎక్కడైనా పనులు పెండింగ్ ఉంటే రానున్న మూడు రోజుల్లో ప్రతిపాదనలు అందజేసి అనుమతి తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శామ్యూల్, ఎంపిడిఓ వెంకటేశ్వరరావు, ఎంపిఓ రామ్ ప్రసాదరావు, టీజీఈడబ్ల్యుఐడిసి ఏఈ రాజు, విఓలు సుజాత, లావణ్య, సుమలత, శోభ, స్వప్న, రమాదేవి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు అధికారిక సేలవు

**- కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ**

**- జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి పి. ప్రావీణ్య**

*వరంగల్ కలెక్టరేట్, మే 25, ప్రభాతవార్త :*

వరంగల్ - ఖమ్మం - నల్లగొండ శాసన మండలి పట్టభద్రుల ఉప ఎన్నిక నియోజవర్గంలో ఓటు హక్కు ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఈ నెల 27న శాసనమండలి ఉప ఎన్నికకు జరిగే పోలింగ్‌లో ఓటు హక్కు వినియోగించుకునేందుకుగాను ప్రభుత్వం అధికారికంగా సెలవు మంజూరు చేస్తూ కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసిందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, పి. ప్రావీణ్య శనివారం ప్రకటనలో తెలిపారు. పోలింగ్ కేంద్రాలు ఉన్న విద్యా సంస్థలు/ కార్యాలయాలకు ఈ నెల 26, 27న ప్రభుత్వ సెలవు ప్రకటించినట్లు తెలిపారు. ఇదే నియోజకవర్గ పరిధిలో ఓటరుగా ఉండి ప్రైవేటు యాజమాన్యాలు, వాణిజ్య సంస్థలు పారిశ్రామిక సంస్థలలో పనిచేసే ఓటర్లు వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకు గాను మాజమాన్యాలు ఆరోజు వారి ఉద్యోగులకు విధులకు ఆలస్యంగా వచ్చేందుకు అనుమతి ఇవ్వటం కానీ, వారు పని చేసే షిఫ్ట్‌లను సవరించడం, పనివేళల్లో వెసులుబాటు కల్పించడం ద్వారా ఓటు హక్కు వినియో గించుకునేందుకు అవకాశం కల్పిం చాలని ఆదేశించినట్లు కలెక్టర్ తెలిపారు. వరంగల్ - ఖమ్మం - నల్లగొండ పట్టభద్రుల ఉప ఎన్నిక ఈ నెల 27న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించడం జరుగు తున్న దని, ఓటర్లందరూ వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యాలు, వ్యాపార, వాణిజ్య సంస్థలు, పారిశ్రామక సంస్థలు వారి ఉద్యోగులకు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ కోరారు.



# విత్తన షాపులపై నిరంతర నిఘా పెట్టాలి

**- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్**

**- రైతు సంఘం ఫిర్యాదు మేరకు షాపులను తనిఖీ చేసిన అధికారులు**

*వరంగల్ కలెక్టరేట్, మే 25, ప్రభాతవార్త :*

రైతులకు విత్తనాలు అమ్మే షాపులపై నిరంతర నిఘా ఏర్పాటు చేసి నకిలీ విత్తనాలను బ్లాక్ మార్కెటింగ్ దందాను అరికట్టాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. రైతు సంఘం ఫిర్యాదు మేరకు శనివారం వరంగల్ స్టేషన్ రోడ్‌లో వ్యవసాయ శాఖ జిల్లా జేడీ ఉషాదాయల్, ఇతర అధికారులు షాపులను తనిఖీ చేయడం జరిగింది. రైతు సంఘం ఇచ్చిన ఫిర్యాదుకు వెంటనే స్పందించి తనిఖీ చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. కానీ ఈ తనిఖీలు ఒక రోజుకే పరిమితమై తూతూ మంత్రంగా ముగిస్తే రైతులకు ఏమాత్రం ఉపయోగం లేదని దీని నిరంతర ప్రక్రియగా చేపట్టాలని కోరారు. నకిలీ విత్తనాలను సరఫరా చేసే దళారులను అమ్మే షాపులపై చట్టరీత్యా చర్యలు తీసుకొని పీడీ ఆక్ట్ నమోదు చేయాలని అలాగే రైతుల అవసరాల దృష్టిలో పెట్టుకొని డిమాండన ఉన్న విత్తనాలను కృత్తిమ కొరత సృష్టించి అధికారులకు విక్ర యించే షాప్ యజమానుల లైసెన్సు రద్దు చేయాలని అన్నారు. అందుకు రైతు సంఘం తన వంతు పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో విగ్నేష్, రైతు సంఘం జిల్లా నాయకులు సిరుల రవీందర్, బరుపాటి రవీందర్, బొల్లు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.





## నేటి సాయంత్రం నుండి మద్యం దుకాణాలు బంద్

*ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:*

ఉమ్మడి వరంగల్-నల్లగొండ-ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీకి ఈ నెల 27వ తేదిన ఎన్నికలు నిర్వహిస్తున్న వేళ వరంగల్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో (వరంగల్, హన్మకొండ, జనగామ) ప్రశాంతవంతమైన వాతావరణంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను నిర్వహించేందుకు వరంగల్ పోలీస్ కమీషనరేట్ తీసుకుంటున్న చర్యల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో 48 గంటల పాటు మద్యం దుకాణాలు మూసివేయాల్సిందిగా వరంగల్ పోలీస్ కమీషనర్ ఉత్వర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వుల మేరకు నేటి సాయంత్రం 4గంటల నుండి 27వ తేది సాయంత్రం 4గంటల వరకు వరంగల్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో మద్యం దుకాణాలు మూసి వేయాల్సిందిగా ఉత్తర్వుల్లో తెలిపారు. ఎవరైనా ఉత్తర్వులను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని పోలీస్ కమీషనర్ తెలిపారు.

## 12 రకాల గుర్తింపు కార్డులతో ఓటు హక్కు వినియోగించుకోవచ్చు

**- జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి పి. ప్రావీణ్య**

*వరంగల్ కలెక్టరేట్, మే 25, ప్రభాతవార్త :*



ఓటరు గుర్తింపు కార్డు (ఎపిక్ కార్డు) లేకుంటే 12 రకాల ప్రత్యా మ్యాయ ఫోటో గుర్తింపు కార్డులలో ఏదో బకదానిని చూపెట్టి తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం ఎలక్షన్ కమీషన్ కల్పిం చిందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పి. ప్రావీణ్య శనివారం ప్రకటనలో తెలిపారు. ఎపిక్ కార్డు లేని వాళ్ల ఆధార్ కార్డు, ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జిఎ జాబ్ కార్డు, బ్యాంకు, పోస్ట్ ఆఫీస్ వారిచే జారీ చేసిన పాస్ పుస్తకాలు, కార్మిక మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఆరోగ్య భీమా స్మార్ట్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, ఎన్.పి.ఆర్. కింద ఆర్.జి.ఐ జారీ చేసిన స్మార్ట్ కార్డు, పాస్ పోర్ట్, ఫోటోతో కూడిన పెన్షన్ డాక్యుమెంట్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పి.ఎస్.యు.లు, పబ్లిక్ లిమిటెడ్ సంస్థల ఉద్యోగులకు ఫోటోతో జారీ చేసిన ఐడి కార్డు, ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు జారీ చేసిన ఐడి కార్డు, ప్రత్యేక వైకల్యం ఐడి కార్డు (యు.డి ఐ.డి)లలో ఏదో ఒకదానితో ఓటు వేయవచ్చని తెలిపారు. జిల్లాలో పట్టభద్రుల ఓటర్‌లు తమ ఓటు హక్కును ఎన్ని పనులు ఉన్నా పోలింగ్ రోజు మే 27న సమయం కేటాయించి తమ ఓటు హక్కును విధిగా వినియోగించుకోవాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఆ ప్రకటనలో కోరారు.

## ఎన్నికల కౌంటింగ్‌కై సిబ్బందికి ప్రత్యేక శిక్షణ

**మొదటి పేజి తరువాయి :**



జూన్ 4వ తేదిన జరిగే పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్‌లో ఎన్నికల కౌం టింగ్‌లో పాల్గొనే సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ కౌంటింగ్ ప్రక్రియ అంతయు భారత ఎన్నికల కమిషన్ ఆదేశానుసారం నిర్వ హించడం జరుగు తుందన్నారు. ప్రతి ఒక్కరు ఎన్నికల కమిషన్ నిబందనలను అనుసరించి నడుచుకో వాలన్నారు. కౌంటింగ్ ప్రశాంతంగా నిర్వహించుటకు ప్రతి ఒక్కరు సమయస్ఫూర్తితో నిబద్ధతతో నిర్వహించాలని అన్నారు. మాక్ కౌంటింగ్ ప్రక్రియ ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. కౌంటింగ్ విధానాలను మాస్టర్ ట్రైనర్స్ రాము, ప్రవీణ్‌లు సంబందిత సిబ్బందికి వివరించడం జరిగింద న్నారు. ఈ కార్యక్రమంలో ఆయశాఖల నోడల్ అధికారులు, కౌంటింగ్ అసిస్టెంట్లు, సూపర్‌వైజర్లు, ఎన్నికల విభాగం అధికారులు తది తరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఉప ఎన్నికలకు అన్ని సిద్ధం

**- జిల్లాలో ఓటు హక్కు వినియోగించుకోనున్న 43812 మంది ఓటర్లు**

**- జిల్లా పరిదిలో 59 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు**

**- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పి. ప్రావీణ్య**

*వరంగల్ కలెక్టరేట్, మే 25, ప్రభాతవార్త :*

వరంగల్ - ఖమ్మం - నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి పి. ప్రావీణ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మే 27న వరంగల్ జిల్లాలో ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగ నున్నదని అందులో వరంగల్ జిల్లా నుంచి మొత్తం 43,812 మంది పట్ట భద్రుల ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని, ఇందులో 27,038 మంది పురుషులు, 16,774 మంది స్త్రీలు ఉన్నారని తెలిపారు. జిల్లా పరిధిలో పట్టభద్రుల ఓటర్లందరికి ఓటర్ సమాచార స్లిప్పులు పంపిణీ చేశామని అన్నారు. అదేవిధంగా వరంగల్ జిల్లా వ్యాప్తంగా 11 రూట్లు, 23 లోకేషన్లు, 59 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా వరం గల్ 21, ఖిలా వరంగల్ 10, గీసుగొండ 4, సంగేమ్ 3, నర్సంపేట 5, నెక్కొండ, పర్వతగిరి, రాయపర్తి, వర్దన్నపేట, కజనాపూర్, చెన్నా రవుపేట, నల్లబెల్లి, దుగ్గొండి మండలాలలో రెండు పోలింగ్ కేంద్రాల చొప్పున ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నానరు. మే 27న జరుగనున్న పోలి ంగ్‌లో ప్రతి ఒక్క పట్టభద్రుల ఓటరు తమ ఓటు హక్కును వినియో గించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.